## పిచ్చికుక్క స్వైర విహారం

### ఇద్దరు బాలురులకు గాయాలు

7 లో




# సూర్య

దినపత్రిక

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 17 | డిసెంబర్ | 2024 | పేజీలు : 17


# పేరుకే సిసిఐ కేంద్రాలు



- పత్తి కొనుగోలులో జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం, ప్రైవేటు వ్యాపారులతో సీసీఐ అధికారుల కుమ్మక్కు
- తేమ పేరుతో రైతులకు కుచ్చుటోపి
- మద్దతు ధర కంటే తక్కువకే కొనుగోలు..
- పత్తి కొనుగోలు కేంద్రాలలో కొరబడిన నిఘా

2 లో



## వనదేవతల గద్దెల విస్తరణకు

# మాస్టర్ ప్లాన్

- మేడారం ఆలయాలకు మహర్దశ
- పునర్నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తి
- 2026 మహా జాతరకు పనులు పూర్తికానున్నాయి

ములుగు ప్రతినిధి/ తాడ్వాయిడిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క, సార లమ్మ ఆలయాల పునర్నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్త య్యింది. త్వరలో పనులు ప్రారంభం కాను న్నాయి. 2026లో జరిగే మహాజాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులు పట్టుదలగా ఉన్నారు. ఈ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు చేసింది. దీంతో పనులు వేగంగా జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. 1971లో దేవాదాయశాఖ వనదేవతలిద్దరికీ ఆలయాలు నిర్మించింది. అవి చిన్నగా ఉండటం, ప్రస్తుతం భక్తుల రాక పెరగ డంతో పూజా కార్యక్రమాలకు ఇబ్బందిగా మారింది. దీంతో మిగతా 2లో..

## జాతీయ సహాయ పునరుత్పత్తి సాంకేతికత బోర్డ్ సభ్యురాలుగా ఎంపీ కావ్య

2 లో






### పేదరికాన్ని నిర్మూలించే

# ఏకైక ఆయుధం చదువు

- బతుకులు మారాలంటే అడుగులు బడివైపు పడాలి
- రాష్ట్ర సాధన లో మానుకోట చరిత్ర ప్రత్యేకం
- విద్యార్థుల సమస్యల పై ఎంటీవీఎస్ అలుపెరుగనిపోరాటం
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

2 లో

### అక్రమంగా నిల్వ ఉంచిన ప్రేలుడు పదార్థాల పై

# టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

74 జెలెటిన్ స్టిక్స్, 100 డిటోనేటర్స్, 53 ఫ్యూజ్ లు స్వాదీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

7 లో





## రైతుభీమా సొత్తు స్వాహా!

- మంజూరైన అయిదులక్షల నగదుకు ఏఇఓ టోకరా
- బాధితురాలు నిరక్షారాస్యులవడం తో పనికానిచ్చిన ఏఇఓ

5లో..

## జాతీయ సహాయ పునరుత్పత్తి సాంకేతికత బోర్డ్ సభ్యురాలుగా ఎంపీ కావ్య

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య:జాతీయ సహాయ పునరుత్పత్తి, సాంకేతికత బోర్డ్ సభ్యురాలిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లోక్ సభ సభ్యులు ఇరువురు సభ్యులుగా ఉండే ఈ బోర్డుకు ముగ్గురు సభ్యులు నామినేషన్ వేయగా అందులో ఒకరు ఉపసంహరించుకున్నారు. డాక్టర్ కావ్యతో పాటు భార్తీ పార్ధీ కూడా గెలుపొందారు.డాక్టర్ కావ్య ఇప్పటికే ఆరోగ్య మంత్రిత్వశాఖ కు అనుబంధంగా పనిచేసే ఆరోగ్య కుటుంబ సంక్షేమ సబ్ కమిటి, స్కిల్ డెవలప్ మెంట్ సబ్ కమిటీ లలో సభ్యురాలిగా కొనసాగుతున్నారు.

## పేదరికాన్ని నిర్మూలించే ఏకైక ఆయుధం చదువు

### బతుకులు మారాలంటే అడుగులు బడివైపు పడాలి

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16,మేజర్ న్యూస్ (సూర్య ):పేదరికాన్ని నిర్మూలించే ఏకైక ఆయుధం చదువేనని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్ ఎంటీవీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామన్న నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంటీవీఎస్ ( నవ తెలంగాణ విద్యార్థి సంఘం ) దశాబ్ది ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని జాటోతు హుస్సేన్ నాయక్ ప్రశాంగించారు. స్వరాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమంలో ఎంటీవీఎస్ పాత్ర ఎంతో గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. 2001 సంవత్సరం నుంచి 2015 వరకు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల పక్షాన నిలబడి న్యాయం కోసం పోరాడిందని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మానుకోటదే ప్రత్యేకమైన స్థానం అన్నారు.విశిష్టమైన చరిత్ర కలిగిన ఈ మానుకోట గడ్డ నుంచి తెలంగాణ ఉద్యమ సమయంలో గిరిజన సామాజిక వర్గానికి చెందినటువంటి విద్యార్థులు కూడా భాగస్వాములు కావడం నిజంగా గర్వించదగ్గ విషయమని అయన అన్నారు. మహబూబాబాద్ అంటేనే అత్యధికంగా గిరిజన జనాభా కలిగినటువంటి జిల్లా అని, ఈ ప్రాంతం నుంచి ఐఎఎస్ ఐపీస్ మరియు ఇతర ఉన్నంతమైన రంగాలలో విద్యార్థులు రాణించాలని అయన అన్నారు. బతుకులు మారాలంటే అడుగులు బడివైపు వేయాలని పేదరికం నిర్మూలించే ఏకైక శక్తి విద్యకు మాత్రమే ఉందని ఆయన అన్నారు

# వనదేవతల గద్దెల విస్తరణకు మాస్టర్ ప్లాన్

మొదటి పేజీ తరువాయి..

నూతన నిర్మాణాలు చేపట్టాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు. దీనిపై దృష్టిసారించిన దేవాదాయశాఖ.. ఈ ఏడాది మహాజాతర ముగిసిన తర్వాత మార్చిలో ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.ఈ నేపథ్యంలో.. నవంబరులో రూ.1.92 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నెల 12న టెండరు ప్రక్రియ ముగిసింది. త్వరలోనే పనులు ప్రారంభించి మహాజాతర కంటే ముందే నిర్మాణం పూర్తి చేస్తామని.. మేడారం ఆలయ కార్యనిర్వహణాధికారి స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు.మేడారంలోని దేవతల గద్దెల ప్రాంగణం విస్తరణకు మాస్టర్ ప్లాన్ రూపొందనుంది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు. తాజాగా.. వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు.



సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. అమ్మవార్ల గద్దెల ప్రాంగణానికి చేరుకున్న తర్వాత.. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విశ్రాంతి, ప్రశాంత దర్శనం రెండో ప్రాధాన్యతగా పనులు చేపట్టనున్నారు. దాదాపు ఎకరం స్థలంలో దేవతల గద్దెలు, ప్రాంగణం ఉంది. దీంతో భక్తుల దర్శనానికి గంటలకొద్దీ సమయం పడుతోంది. రాబోయే రోజుల్లో అన్నిరకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. అయితే.. హడావుడిగా కాకుండా ప్రణాళికబద్ధంగా నిర్మించేందుకు మాస్టర్ప్లాన్ సిద్ధమవుతోంది.

# పేరుకే సీసీఐ కేంద్రాలు

కాటారం, డిసెంబర్ 16, మేజర్ సూర్య న్యూస్: పత్తి కొనుగోళ్లలో దళారుల దందా అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతున్నది. జిన్నింగ్ మిల్లుల యజమాన్యాలు, దళారులు కుమ్మక్కై రైతుల శ్రమను గద్దల్లా తన్నుకుపోతున్నారు. జిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్న ప్రైవేటు వ్యక్తులతో సీసీఐ అధికారులు పత్తి వాహనాలను తేమ శాతం నిర్ధారించే యంత్రాలను ఇచ్చి పరిశీలిస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులు పత్తి వాహనాలను పరిశీలించగాతేమ ఎక్కువగా ఉందంటూ పత్తి నాణ్యత సరిగా లేదంటూ రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నారు. సీసీఐ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది తేమ పరీక్ష చేసి తిరస్కరించడంతో ట్రాక్టర్ , ఆటో, టాటా ఏసీ, డీఎస్సీ వాహనంలో రైతులు తెచ్చిన పత్తిని వేరే ప్రాంతాలకు తరలించలేక ఖర్చు భారంగా భావిస్తున్న రైతులు వాహన కిరాయి బరమని భావించి అనివార్యంగా పక్కనే ఉన్న ప్రైవేటు వ్యాపారులకు, జిన్నింగ్ మిల్లు యజమానులు అడిగిన ధరకు రైతులు అమ్ముకోవాల్సి వస్తుంది. రెండు శాతం కమిషన్ తో సహా లోడింగ్ చార్జీల పేరుతో మిల్లుల నిర్వాహకులు, ప్రైవేట్ వ్యాపాలురు, దళారులు సిండికేట్ గా మారి మద్దతు ధర కంటే తక్కువ రేటును చెల్లించి రైతుకు కుచ్చుటోపి పెడుతున్నారు. తేమ సాకుతో మిల్లుల యజమానులు, దళారులు సృష్టించిన ఉచ్చులో పడి రైతులు బలవుతున్నారు. అన్నదాతలకు సాకులు చెబుతున్న మిల్లులు యజమానులు మాత్రం దళారీల ద్వారా వచ్చే పత్తిని మాత్రం నేరుగా కొనుగోలు చేస్తున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో దళారీల దందా యథేచ్ఛగా సాగుతున్నది.సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్ పత్తికి రు. 7471 ధర కల్పిస్తుండగా ప్రవేటు వ్యాపారులు రు.6000 నుండి 6500 కొనుగోలు చేస్తున్నారు. అనంతరం అదే పత్తిని తమకు నమ్మకమైన కొందరు రైతులతో అవగాహన కుదుర్చుకొని వారి పాసుపుస్తకాలతో సీసీఐ కేంద్రాల్లో అమ్ముతున్నారు . తద్వారా క్వింటాల్ కు పత్తికి రు.1000 నుండి రు. 1500 లాభం పొందుతున్నారు. గ్రామాలలో కొందరు చిన్న సన్న కారు రైతులకు సీసీఐ కేంద్రాల్లో పత్తి అమ్మకంపై అవగాహన లేకపోవడం, ప్రైవేటు వ్యాపారుల వద్ద ముందే పెట్టుబడికి డబ్బు తీసుకొని ఉండటంతో వారికే పత్తిని విక్రయిస్తున్నారు. సీసీఐ పత్తి కొనుగోలుదారులకు, వ్యాపారులకు మధ్య అవగాహనతోనే ఇది జరుగుతుందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు వ్యాపారుల పత్తి సీసీఐ కేంద్రాలకు రాకుండా కఠినంగా వ్యవహరించాలని రైతులు కోరుతున్నారు.





### సీసీఐ కేంద్రాల వద్ద కొరవడిన నిఘా..

సీసీఐ కేంద్రాల్లో ప్రైవేట్ దందా, తేమ శాతం కొర్రీలను క్షేత్రస్థాయిలో చూసే ప్రభుత్వ అధికారులు కరువయ్యారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ఆయా జిన్నింగ్ మిల్లుల వద్ద ఉండి రైతుల సందేహాలను నివృత్తి చేయాలి. ఈ ప్రక్రియను పర్యవేక్షణ చేసేందుకు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సైతం నిరంతరం పర్యవేక్షణ చేయాలి. వీరితోపాటు జిన్నింగ్ మిల్లుల సమీపంలోని మార్కెట్ కమిటీ సెక్రటరీలు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నిరంతరం పర్యవేక్షణ చేయాలి. కానీ.. కేవలం మార్కెట్ కమిటీకు చెందిన డేటా ఎంట్రీ ఆఫీసర్ మినహాయించి సీసీఐ కేంద్రాల్లో ఇతర అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. అలా వచ్చామా, ఇలా వెళ్లామా సోషల్ మీడియాలో ఫొటో అప్లోడ్ చేశామా అన్నట్లు అధికారులు వచ్చిపోతున్నారని, తమ సమస్యలు వినే నాథుడు లేడని రైతులు వాపోతున్నారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్16,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్ర కమిటీ పిలువు మేరకు హైదరాబాద్ లో ధర్నాకు మాజీ సర్పంచులు వెల్లకుండా సోమవారం స్టేషన్ ఘనపూర్ మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ ను అలాగే మండలంలోని విశ్వనాధపురం గ్రామ మాజీ సర్పంచ్ అనుమాల మల్లేశం ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో తిరిగి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ఏకైక లక్ష్యంతో రాష్ట్రంలోని తాజా మాజీ సర్పంచులు తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తమను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. న్యాయబద్ధంగా తమకు పెండింగ్ లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని గత ప్రభుత్వంలో గ్రామానికి కథానాయకుడిగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత సర్పంచుదేనని గత ముఖ్యమంత్రి కెసిఆర్ పూర్తి అధికారాలను ఇచ్చి గ్రామంలో గతంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి చేసుకునే బాధ్యత సర్పంచులకు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ సర్పంచులను అగౌరపరిచే దిశగా నేటి ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజలను వంచించడమే కాకుండా స్పెషల్ అధికారుల పేరిట గ్రామాలను భ్రష్టు పట్టించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. సంవత్సరం కాలం పాటు స్థానిక సంస్థల ఎలక్షన్ జరపకుండా కాలయాపన చేయడమే కాకుండా న్యాయపరంగా చేసిన పనులకు బిల్లులు ఇప్పటివరకు విడుదల చేయకపోగా అర్ధరాత్రి ఇంట్లో నుండి పట్టుకొచ్చి పోలీస్ స్టేషన్లో పెట్టడం హేయమైన చర్యగా అభివర్ణించారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి



ఉంటే పెండింగ్ ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ఇప్పటికే గ్రామాల్లో అనేకమంది మాజీ సర్పంచులు అప్పులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నారని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేని పరిస్థితిలో తాము ఉన్నామని గ్రహించి ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే సీఎం ప్రజా ప్రతినిధులను ఇబ్బందుల గురి చేయడం సరికాదన్నారు. ఇప్పటికీ గ్రామపంచాయతీలో నిధులు రాక సిబ్బందికి సరిగ్గా జీతాలు అందక కొట్టుమిట్టాడు తున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయి బిల్లులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కోట గుళ్ళు గోశాల గోమాతలకు పశుగ్రాసం వితరణ



గణపురం రూరల్, డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన పుప్పాల లక్ష్మి రాజయ్య దంపతులు రూ.5 వేలతో పశుగ్రాసాన్ని అందజేశారు. మొదట సోమవారం సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. గోశాల గోమాతలకు పశుగ్రాసం అందజేసిన పుప్పాల లక్ష్మి రాజయ్య దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## శివునిపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పంపిణీ



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్16,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పడవతరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం ఆల్ ఇన్ వన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా బాద్యుడు పి.హరికిషన్ రెడ్డి,శివునిపల్లి గ్రామ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎండి దస్తగిరి మాట్లాడుతూ టెన్త్ విద్యార్థులు 100 శాతం పలితాలతో పాటు 10/10 జిపిఎ సాధించాలనే ఉద్దేశ్యంతో ఆల్ ఇన్ వన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.కావున విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా క్లబ్ బాద్యుడు హరికిషన్ రెడ్డిని,దస్తగిరిని ఎంఈఓ జి కొమురయ్య అభినందించారు. ఈ కార్యక్ర మంలో కాంప్లెక్స్ హెచ్ఎం కుసుమ రమేష్, ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఫకీర్ దాస్, జి రవి, శర్మ, ఇ రమేష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కృత్యమేళా



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్16,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన సోషల్ స్టడీస్ కాంప్లెక్స్ సమావేశంలో పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు కే కృష్ణ వేణి, ఇ.రమేష్, కే రజనీ ఆధ్వర్యంలో కృతమేళ నిర్వహించారు. ఈ కృత్యమేళను ఎంఈఓ జి కొమురయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ సబ్జెక్టులను నేరుగా బోధించడం కంటే కృత్యాల ఆధారంగా బోధిస్తే విద్యార్థుల సులభంగా అర్థం చేసుకుంటారని అన్నారు. వెయ్యి మాటలు కన్నా ఒక కృత్యం మేలని అన్నారు.ఇటువంటి కృత్యమేళాలు నిర్వహించి విద్యార్థులలో చదువుపై జిజ్ఞాస పెంచాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కుసుమ రమేష్, సోషల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కుమారస్వామికి బాబా సాహెబ్ అంబేద్కర్ నేషనల్ అవార్డు

గణపురం రూరల్ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన ఇనగాల ,కుమారస్వామి కి అకాడెమీ నేషనల్ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ చేతుల మీదుగా బాబా సాహెబ్ అంబేద్కర్ నేషనల్ అవార్డును దేశ రాజధాని ఢిల్లీలోని ఆంధ్ర ఆడిటోరియం భవన్ లోఅందుకున్నారు. కుమారస్వామి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ కేటీపీపీ బ్రాంచ్ అధ్యక్షులు గా అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తూ ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ ఆర్టిజన్ ల కు ఉద్యోగ భద్రత కల్పించాలని జెన్ కో అన్ని యూనియన్ నాయకులను ఏకం చేస్తూ కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తున్నందుకు అంబేద్కర్ ఆశయాలను వారి భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తూ అనగారిన వర్గాల ప్రజల కోసం నిత్యం పోరాటా న్ని చేస్తున్నందుకు కుమారస్వామికి ఈ అవార్డును ప్రధానం చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

### ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: గత రెండు రోజులపాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టీజీపీఎస్సీ) ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న గ్రూప్ -2 పరీక్షల ను జిల్లాలో 17 పరీక్ష కేంద్రాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగుసాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు. రెండవ రోజు గ్రూప్ -2 పరీక్షల సందర్భంగా జిల్లా ఎస్పీ సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తద్వార రెండవ రోజు కూడా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి అని అన్నారు. ఈ పరీక్ష సజావుగా సాగేందుకు అభ్యర్థులు కూడా సహకరించారని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా అదనపు ఎస్పీ, డి.ఎస్.పిలు సిఐలు, పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## నేషనల్ కరాటే టోర్నమెంటులో ప్రతిభ కనబరిచిన లయోల హై స్కూల్ విద్యార్థి

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 16,మేజర్ న్యూస్(సూర్య):నేషనల్ కరాటే టోర్నమెంట్ కుంగ్ ఫూ డూ చాంపియన్ షిప్ ఓపెన్ టూ హాల్ మార్షల్ ఆరట్స్ స్టైల్స్ డిసెంబర్ 15వ తేదీన హైదరాబాద్ యూసుఫ్ గూడ కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది.ఈ కరాటే టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా నంది అవార్డు గ్రహీత ఉత్తమ యాక్షన్ దర్శకుడు స్టంట్ కొరియోగ్రాఫర్ పీటర్ హైన్(ఫైట్ మాస్టర్) పాల్గొని కరాటే పోటీలను ప్రారంభించారు.ఈ కరాటే టోర్నమెంట్ లో నేషన్ కుంగ్ పు డూ ఫెడరేషన్ అధ్యక్షుడు కంటేశ్వర్,ఫైట్ మాస్టర్లు కార్తీక్,రాజు ఫైట్ మాస్టర్లు ఉన్నారు.ఈ నేషనల్ టోర్నమెంట్ లో జూనియర్ విభాగంలో జనగామ



జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని లయోల హై స్కూలులో 6 వతరగతి చదువుతున్న పామునూరు గ్రామానికి చెందిన విద్యార్థి వంగ సహన్ కటాస్ లో రెండవ స్థానంలో నిలిచి గ్రాండ్ మాస్టర్ కంటేశ్వర్ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్నాడని కరాటే మాస్టర్లు పెసరు సారయ్య, వంగ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.శ్రీనివాస్, డైరెక్టర్లు పాలకుర్తి శ్రీధర్,సాంబరి సత్యనారాయణ, మండల శంకర్,ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

# గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

### గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించిన కలెక్టర్



జనగామ అర్బన్, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ జనగామ జిల్లా లో సోమవారం ప్రశాంతంగా ముగిశాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు . జిల్లా లోని సెయింట్ మెరీస్ గ్రూప్-2 పరీక్ష కేంద్రమును జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూసామన్నారు.పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓఎంఆర్ )పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని పరీక్ష ముగిసేంత వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు.పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అని గమనించారు మొత్తం 5470 మంది అభ్యర్థులకు గాను సోమవారం ఉదయం జరిగిన పరీక్ష కి 2893 మంది హాజరు కాగా 2577 గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్ష కి 2891 మంది హాజరు కాగా 2579 గైర్హాజరయ్యారు.

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 16 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మాంటిసోరి, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, ప్రభుత్వ జూని యర్ కళాశాలలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిజిపి ఎస్సి నిబంధనలు మేరకు పరీక్షా కేంద్రాల్లో కి సెల్ ఫోన్ అనుమతి లేనికారణం గా నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని పాటించారు. తన సెల్ ఫోన్ను వాహనంలోనే వదిలి వెళ్ళి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు.పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెం డెట్లకు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా, సక్రమంగా జరి గేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్య ర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంత రాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర





వైద్య సేవలు అన్ని కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 4 సబ్జెక్ట్ లో గ్రూప్ 2 పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం అలాగే రెండో రోజు ఉదయం సాయంత్రం పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మాంటి సోరిలో పాఠశాలలో 15 రూములు ఏర్పాటు చేశామని 360 మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 190 మంది హాజరు అయ్యారని, 170 మంది గైర్హాజరు అయ్యారని, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో 12 రూములు ఏర్పాటు చేయగా 288 మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 144 మంది హాజరయ్యారని, 144 మంది గైర్హాజరయ్యారని, అలాగే భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జానియర్ కళాశాలలో 12 రూములు ఏర్పాటు చేయగా 288 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 116 హాజరయ్యారని,172 మంది గైర్హాజరు అయినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజిపిఎస్సి పర్యవేక్షకులు, చీఫ్ సూపర్రింటెండట్లు, రూట్ అధికారులు పాల్గొన్నారు.

### పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసి

## నల్లబెల్లి నూతన ఎస్.ఐ

నల్లబెల్లి ,డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ గా బాధ్యతలు చేపట్టిన వి. గోవర్ధన్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, నీతి, నిజాయితీతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.ఐ కి సూచించారు.



# గర్భిణీలు,బాలింతలు,నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలి


### ఆసుపత్రి లో ఏవైన సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

### సీకెఎం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

వరంగల్ ప్రతినిధి డిసెంబర్16 మేజర్ న్యూస్(సూర్య): సికెఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు,బాలింతలు,నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను,సిబ్బందిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. వరంగల్ లోని సికెఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ని జిల్లా కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఇన్ పేషంట్,ఔట్ పేషంట్,నవజాత శిశువులకు అందిస్తున్న





వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్,పరిపాలన విభాగం,ఆంటీనేటల్ వార్డ్, లేబర్ గది,పోస్ట్ నెటల్ వార్డ్,ఆపరేషన్ థియేటర్,ఫార్మసీ స్టోర్,కిచెన్ లను కలెక్టర్ పరిశీలించారు.వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసు కురావాలని సూచించారు. సమీకృత సలహా పరీక్ష(ఐసీటీసీ) కేంద్రాన్ని, అదేవి ధంగా ఆసుపత్రిలోని హెచ్ఐవి టెస్ట్ సెంటర్ను కలెక్టర్ పరిశీలించారు. ఆసుప త్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్యశ్రీ పథకం లో వర్తించే వివిధ జబ్బులకు సంబంధించిన వివరాలతో కూడిన జాబితాను ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సందర్భంగా వైద్యులు ,సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు అందుతున్న వైద్యం గురించి స్వయంగా కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు.ఆసుపత్రికి ప్రతిరోజు 300 మంది పేషంట్లు వస్తున్న దృష్ట్యా ప్రస్తుతమున్న రెండు ఓపి కౌంటర్లకు అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరుచుటకు చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు.ఆసుపత్రి డాక్టర్లతో పాటు సిబ్బంది అందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్ తో పాటు ఐ డి కార్డులు అందజేయాలన్నారు. ఆస్పత్రి ఇరువైపు లా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేషెంట్లకు ప్రతి ఔషధం ఆస్పత్రి నుండే అందజేయాలని బయట నుండి పేషెంట్ల ద్వారా తెప్పించినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫార్మసీలో అధికంగా తక్కువగా వినియోగించే ఔషధాల వివరాలు ఫార్మసిస్టును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుప త్రిలో మల్టీ ప్యారా మానిటర్ను ప్రారంభించారు. ఆసుపత్రిని,పరిసరాలను పరిశీలించి పనికిరాని వస్తువులను పరిసరాలలో పేరుకొని ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. పరిసరాలలో ఎలుకల నివారణ నిమిత్తం కాంక్రీట్ వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ఆర్ ఎం ఓ లు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ సత్య జిత్ రే,ఏవో సాజిద్, వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సర్వే జరగాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య : అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. సోమవారం జనగామమున్సిపాలిటీ పరిధిలోని 22 వ వార్డు లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ ను కలెక్టర్ పరిశీలించారు . ప్రజాపాలన కార్యక్రమంలో





ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ లో నమోదు చేస్తున్న సర్వే ప్రక్రియ ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. దరఖాస్తుదారులు సంబంధిత పత్రాలను ముందస్తుగా అందుబాటులో పెట్టుకొని సర్వే వేగవంతం



అయ్యేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. సర్వే కోసం భూమి యాజమాన్య పత్రం అత్యంత ముఖ్యమైనదని, సొంత ఇంటికి స్థలం ఉందా, ఉంటే దానికి సంబంధించిన ధృవపత్రాలు, అవి లేని పక్షంలో ఇంటి పన్ను రసీదులు, తెల్ల రేషన్ కార్డ్ తదితర పత్రాలను పరిశీలించాలని తెలిపారు. లబ్దిదారుడితో పాటు ఇంటి పైకప్పు, స్థలానికి సంబందించిన చిత్రాలను యాప్ లో సక్రమంగా అప్లోడ్ చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందుబాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమం లో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా బండ్ పనులను పూర్తి చేయండి



### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### భద్రకాళి వడ్డేపల్లి బండ్ లలో క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనుల పరిశీలన

హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: నిర్దేశిత గడువు లోగా భద్రకాళి వడ్డే పల్లి బండ్ లలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం భద్రకాళి బండ్ వడ్డేపల్లి బండ్ లలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని వేగవంతంగా పూర్తి చేయడానికి అధికారులకు






తగు సూచనలు చేశారు.భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న పనుల పురోగతిని పరిశీలించిన కమిషనర్ ఇప్పటివరకు పూర్తయిన పనుల తో పాటు పూర్తి చేయాల్సిన పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని మిగిలిన పనులను ఈ నెల చివరి లోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం వడ్డేపల్లి బండ్ ను పరిశీలించిన కమిషనర్ పూర్తయిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని బండ్ పై బ్యూటిఫికేషన్ పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ,ఈ ఈ లు శ్రీనివాస్, సంతోష్ బాబు, డిఈ రవి కిరణ్ , స్మార్ట్ సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుభీమా సొత్తు స్వాహా!

### ఇచ్చిన చెక్ బౌన్స్ కావడంతో

### పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు



కురవి డిసెంబర్ 16,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూ బాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం కురవి మండల వ్యవసాయ శాఖలో భారీ



కుంభకోణం బయట పడింది. మండలం లోని గుండ్రాతి మడుగు క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో)గా పనిచేస్తున్న కళ్యాణ్ చనిపోయిన రైతు భీమా సొమ్మును గుట్టు చప్పుడు కాకుండా రైతు బీమా,పథకం కింద మంజూరైన అయిదు లక్షల రూపాయలు కాజేశిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. కురవి మండలం గుండ్రాతి మడుగు గ్రామానికి చెందిన రైతు బానోతు బాలు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో మృతిచెందాడు. చనిపోయిన బాలు రైతు భీమా పథకానికి అర్హుడు కావడం తో ఏఇ ఓ వివరాలను నమోదుచేశారు.అక్టోబర్ పద్దెనిమిదవతారీఖున నామినీగా ఉన్నబాలు సతీమణి హిరాణి ఖాతా లో జమ కావడం జరిగింది. భాది తురాలు హిరాని నిరాక్షారాస్యురాలు కావడం తో ఏ ఇ ఓ కళ్యాణ్ సాయం కోరారు. ఇదే అదునుగా భావించిన కళ్యాణ్ భాధితురాలుతో నగదుబదిలీపత్రాలపై వేలిముద్రచేయించుకుని గుట్టు చప్పుడు కాకుండా పనికానిచ్చేశాడు. భాదితురాలు ఖాతాలో నగదు జమ కాకపోవడం తో తన అల్లుడు రమేష్ సహకారం తో బ్యాంకు కు వెళ్లి ఆరా తీయగా జరిగిన నిర్వాకం బయటపడింది. దీనితో భాధితురాలు హిరాని లబోదీభో మంటూ వెళ్లి ఏవో ను నిలతీయగా ఖంగుతిన్న ఏఇ వో కళ్యాణ్ విషయం బయటకి పొక్కకుండా దిసెంబర్ 3వ తారీఖున భాదితురాలుకు సర్ది చెప్పుకుని చెక్కు రూపం లో ఇస్తానని అంగీకరించాడు. ఇచ్చిన చెక్కు కూడా బౌన్స్ కావడం తో భాధితురాలు పోలీసులను ఆశ్రయించారు.మాకు న్యాయం చేయాలి. బాధితురాలు బానోతు హిరాని. భీమా పైసలు వస్తే అవసరాలు తీరుతాయినుకున్నామని తీరా చూసే సరికి ఇలా జరిగిందని భాధితురాలు హిరాని ఆవేదన వ్యక్తం చేసారు. తమ సొమ్ము తమకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.భాధితులు పిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. మండల వ్యవసాయధికారి జి. నరసింహ కురవి మండల వ్యవసాయ అధికారి ని వివరణ కోరగా జరిగిన ఘటన పై భాధితులు ఎవరు తమకు పిర్యాదు చేయలేదని తెలిపారు. తమకు పిర్యాదు చేస్తే సదరు అధికారిపై విచారణ జరిపి , వాస్తవమని తేలితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అయన అన్నారు.

# ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

## పరీక్ష కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ములుగు రూరల్, డిసెంబర్ 16 ( మేజర్ న్యూస్ సూర్య ): జిల్లాలో రెండు రోజులపాటు జరిగిన గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. 9 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు 2195 మంది అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేశారు. సోమవారం ములుగు మండలం బండారుపల్లి మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి సూచనలు చేశారు. నిబంధనల మేరకుపరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని పాటిస్తూ తన సెల్ ఫోన్ను వాహనంలోనే వదిలి వచ్చారు. పరీక్ష సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఇంచార్జీ సంపత్ రావు ఉన్నారు. కాగా సోమవారం జరిగిన రెండు స్టేషన్లో సగం మంది అభ్యర్థులు మాత్రమే పాల్గొన్నారు. 2195 మందికి గాను ఉదయం స్టేషన్లో 1102 (50.21%) మంది హాజరు కాగా 1093 మంది పరీక్ష రాయలేదు. అదేవిధంగా మధ్యాహ్నం సెక్షన్ లో 1099 (50.07%) మంది అభ్యర్థులు పరీక్ష రాయగా 1096 మంది హాజరు కాలేదు. రెండు రోజులపాటు జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా ముగియపడడంతో అధికారులు ఆనందం వ్యక్తం చేశారు.







## ఇందిరమ్మ రాజ్యం - ఇంటింటా సౌభాగ్యం

### 1వ వార్డులో ఇండ్ల సర్వే



పరకాల ,డిసెంబర్ 16, సూర్య న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఒకటో వార్డులో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు సర్వే నిర్వహిస్తున్నారు. కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలు ప్రజా పాలనలో సమర్పించిన దరఖాస్తు ఆధారంగా వార్డు ఆఫీసర్ ఇందిరమ్మ యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తి సాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్ళను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. వార్డులోని వారు ఇంటి పన్ను, నల్ల పన్ను, కరెంట్ బిల్లు, ఇంటి స్థలము పేపర్లు తగిన వివరాలు అందజేయాలని స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కోరారు.

## పర్వతగిరి ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

పర్వతగిరి (డిసెంబర్ 16 )సూర్యా న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీని నిర్వహించారు. నెక్కొండ మండలం అప్పలరావుపేటలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న శోభారాణి పర్వతగిరి విద్యార్థులకు 30 వేల విలువగల బ్యాగులను డొనేషన్ గా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లింగారెడ్డి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వెంకటరమణారెడ్డి ఉపాధ్యాయులు లలితాదేవి సుభాషిని రామస్వామి నవీన్ ప్రసాద్ మరియు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట అభివృద్ధి లో కుంటుపడింది

**కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అభివృద్ధి ఆగిపోయింది**

**నిధులు అడిగే వారు లేరు కానీ ఉన్న నిధులు రద్దు అయినాయి**

**మంత్రి సీతక్క నర్సంపేట అభివృద్ధి పై ఏ ఒక్కనాడు సమీక్ష నిర్వహించలేదు**

**మంత్రి సీతక్క అసెంబ్లీలో చేసిన ప్రకటనను ఖండిస్తున్నాం**

**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొత్తగా నిధులు అడిగే వారు ఎవరు లేరని, కానీ ఉన్న నిధులు రద్దు కావడంతో నర్సంపేట అభివృద్ధి కుంటుపడిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి సీతక్క నిండు సభలో అన్ని అబ్బదాలు, అసత్యాలు మాటాడినారని చెప్పారు. తమ ప్రభుత్వం లో కొత్తగా రోడ్డు నిర్మాణము చేయడానికి సంబంధించిన అన్ని నిధులను విడుదల చేశామని, ప్రతి గ్రామ పంచాయతీ తో పాటు స్వచ్ఛ భారత్ గ్రామాలు, తండాలలో కొత్తగా రోడ్ల నిర్మాణం చేస్తున్నామని మంత్రి తప్పుడు ప్రకటన చేశారని తెలిపారు. నర్సంపేట నియోజ కవర్గంలో తాను ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో వందల కోట్ల నిధులు మంజూరు చేయిస్తే రద్దు చేశారని పేర్కొన్నారు. రద్దు చేయడం, దాటా వేయడం , కక్ష పూరితంగా వ్యవహరించడం కనపడడం లేదా అని ప్రశ్నించారు. మంత్రి సీతక్క ఒక రోజైన నర్సంపేట కి వచ్చి సమీక్ష సమావేశం నిర్వహించారా సమీక్ష చేస్తే తెలుస్తుందని ఎందుకంటే పక్కనే ఉన్నారు కదా అన్నారు. ప్రభుత్వం పై పట్టు లేదు నియోజకవర్గంలో సమీక్షించే ఓపిక లేదు నర్సంపేట నియోజకవర్గానికి ఒక్కసారి అయినా వచ్చి సమీక్ష సమావేశం నిర్వహించే పరిస్థితి లేదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించే మంత్రి సీతక్క నర్సంపేట అభివృద్ధి పై ఒక్కనాడు కూడా సమీక్ష చేయలేదని చెప్పారు. బిల్లుల కోసం 10 శాతం వసూలు చేస్తున్నటు వంటి మీ ప్రభుత్వ వైఖరి పట్ల అసెంబ్లీ మీరు ఎందుకు మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలో 10 శాతం వసూలు లేకుండా కాంట్రాక్టర్లకు బిల్లులు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కప్పం కడితే రెండ నెలల్లో బిల్లులు ఎలా వచ్చినాయన్నారు. కొత్త గా నిధులు అడిగే వారు ఎవరు లేరని, ఉన్న వ్యవస్థ మొత్తం ఆగిపోయిందని ఇకనైనా నర్సంపేట వైపు దృష్టి పెట్టాలని మంత్రి సీతక్క ను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.



## తెలంగాణ పిసిసి అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసిన తొర్రి పద్మా యాదవ్



పర్వతగిరి (డిసెంబర్ 16 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండలం చింత నెక్కొండ కు చెందిన మహిళ కాంగ్రెస్ నాయకురాలు తొర్రి పద్మ యాదవ్ గాంధీ భవన్లో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు పర్వతగిరి మండలంలో పార్టీ పటిష్టతకు అండగా ఉండాలని అడిగారు స్థానిక సమస్యల గురించి వివరించారు.

# పోటీలో పాల్గొనడమే మొదటి విజయం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**ఘనంగా ప్రారంభం అయిన జిల్లా స్థాయి సీఎం కప్ 2024 పోటీలు**

**డీసీపీ రాజమహేంద్ర నాయక్,**

**మున్సిపల్ చైర్ పర్సన్ జమున తో కలిసి**

**సీఎం కప్ జెండాని ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను**

**ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ అర్బన్, డిసెంబర్ 16 ,మేజర్ న్యూస్ సూర్య: విద్యకి ప్రాధాన్యత ఇస్తూనే విద్యార్థుల మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించాలన్న లక్ష్యం తో ప్రభుత్వం సీఎం కప్ 2024 పోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు .సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటిల్లో భాగంగా సోమవారం స్థానిక ధర్మకంచ స్టేడియం లో ఏర్పాటు చేసిన



కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై పోటీలను ప్రారంభించారు . అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు . ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి వచ్చిన క్రీడాకారులు అదే ఉత్సాహంతో ఇక్కడ నుండి రాష్ట్ర స్థాయి కి వెళ్లి సీఎం కప్ జనగామ జిల్లా కి వచ్చేలా మిగతా క్రీడాకారులతో పోటీ పడాలన్నారు. జిల్లాలో క్రీడకారులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, కావలిసిన మౌలిక వసతులను కల్పిస్తూ స్టేడియం ను వివిధ క్రీడలకు అనుగుణంగా తీర్చిద్దిద్దామ్మన్నారు. ప్రతి కార్యక్రమం లో క్రీడలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్నమన్నారు . గెలుపు, ఓటమి లను ఆలోచంచకుండా ప్రతీ పోటీలో పాల్గొనాలని,అదే మొదటి విజయమన్నారు. అనంతరం వాలిబాల్, బ్యాడ్ మెంటన్, బేస్ బాల్ క్రీడలని డీసీపీ తో కలిసి కలెక్టర్ ఆడి ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు .కార్యక్రమం లో , మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను

## పారదర్శకంగా నిర్వహించాలి

**ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 16 (మేజర్ న్యూస్): ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా, పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ వినియోగం, సర్వే నిర్వహణపై అదనపు కలెక్టర్లు, ఆర్ డి ఓ, ఎంపిడిఓ, ఎంపిఓ లతో టేలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటోంద న్నారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 90863 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు 10594 దరఖాస్తుల సర్వే పూర్తి చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సర్వే కొనసాగుతోందని ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్ లైన్ విధానం ద్వారా పంపించడం జరుగుతుంద న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని, ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇల్లు సర్వే చెయడం జరుగు తుందనీ, ప్రజలు ఆందోళన చెందవద్దనీ, ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలనీ, ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపిడి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవా లని లేదా కలెక్టరేట్లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ జిల్లా ప్రజలను కోరారు.



## ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్**



వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీ డబ్ల్యూ ఎం సి ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో జరిగిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులను అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 17, హెల్త్ సానిటేషన్06,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)04,టౌన్ ప్లానింగ్31,మంచినీటి సరఫరా04, ఎలెక్ట్రికల్ విభాగం01 లు రాగ మొత్తం ఫిర్యాదుల సంఖ్య 63.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా,ఎస్ఈ ప్రవీణ్ చంద్ర,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి,హెచ్ ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి,డి ఎఫ్ ఓ శంకర్ లింగం,ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్,డిప్యూటీ కమిషనర్ లు కృష్ణా రెడ్డి,హెచ్ ఓ రమేష్,ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క స్వైర విహారం

**ఇద్దరు బాలురులకు గాయాలు**



చిట్యాల, డిసెంబర్ 16 మేజర్ న్యూస్: మండలంలోని ఒడితల గ్రామంలో సోమవారం పిచ్చి కుక్కల దాడి చేయడంతో ఇద ్దరు బాలురలకు తీవ్రంగా గా యల యినాయి. పాసిగడ్డ తండ కు చెంది న జరుపుల వర్షిత్ (8) ఒడితల గ్రామానికి చెందిన కందుకూరి రాహుల్ చారి (9) పిచ్చి కుక్కలు వారిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయినాయి. గాయపడిన ఇద్దరి బాలురులను చికిత్స నిమిత్తం 108లో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ప్రేలుడు పదార్థాల పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి



వరంగల్ క్రైమ్, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ మహా నగరంలో అక్రమంగా నిల్వ చేసిన ప్రేలుడు పదార్థాల పై సోమవారం టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్స్, ఫూజ్ లు స్వాధీనం చేసుకున్నారు. టాస్కోఫ్ర్స్ ఎ.సి.పి మధుసూదన్ తెలిపిన వివరాల మేరకు వరంగల్ ఉర్సుగుట్ట వద్ద గల భీరన్న కుంట లో నమ్మదగిన సమాచారం మేరకు అనిత ఇంటిలో అనుమతి లేకుండా అక్రమంగా ప్రేలుడు పదార్థాలు నిల్వ చేసినట్టు సమాచారం వచ్చినట్లు తెలిపారు. మిల్స్ కాలనీ పోలీసులు , టాస్క్ ఫోర్స్ పోలీసులు సయుక్తంగా దాడి చేసి , 74 జెలేటిక్ స్టిక్స్ , 100 డిటోనేటర్స్ , ఫ్యూజ్ లు 53 స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న ప్రేలుడు పదార్థాల తో పాటు అనిత ను తగు చర్య నిమిత్తం మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సార్ల రాజు, ఆర్.ఎస్.ఐ భానుప్రకాశ్ ,టాస్క్ ఫోర్స్ సిబ్బంది, మిల్స్ కాలనీ పోలీసులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు తేవాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 16 మేజర్ న్యూస్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఎస్పీ కిరణ్ కిరణ్ ఖరే తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సీఎం కప్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పావురాలను ఎగుర వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతా యని తెలిపారు. గ్రామస్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సాహించాలనే లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం గత నెల 27వ తేదీ నుండి గ్రామస్థాయిలో సి ఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో ఈ నెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు వివిధ క్రీడా అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు కారులు గ్రామ స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదిగే విధంగా తెలంగాణ రాష్ట్రం నుండి క్రీడకారులను తయారు చేయడానికి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో సీఎం కప్ పోటీలలో గెలుపొందిన రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. గెలుపు ఓటమితో సంబందం లేకుండా క్రీడాకారులు ఆటల్లో పాల్గొనాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయికి చేరుకున్నందుకు క్రీడాకారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో రాణించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని అన్నారు. అంతకు ముందు క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. జెండా ఊపి క్రీడా పోటీలు. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా స్పోర్ట్స్ అధికారి రఘు, డీఈఓ రాజేందర్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.







## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 16 (మేజర్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, సిపిఓ ప్రకాష్, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణిని, డిసి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేనీ, డిఎం డిసిఎస్ ఓ రాం పతి, ఎస్సి వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, డిడబ్లుఓ ఇంచార్జీ శిరీష, ఎల్ డి ఎం జయ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగంగా పూర్తి చేయాలి

**కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి**

**అంగన్వాడి కేంద్రాలలో మెనో ప్రకారం**

**పౌష్టిక ఆహారం అందించాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్, ప్రతినిధి డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ నిబంధ నల ప్రకారం క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే స్పష్టంగా వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి, మహబూబాబాద్, మరిపెడ మండ లాల్లో సుడిగాలి పర్యటన చేశారు. కురవి,మహబూబాబాద్ పట్టణం 11వ వార్డు, భవాని నగర్ కాలనీ, 16వ వార్డు, రామన్నపేట కాలనీ, మరిపెడ మం డలం, అబ్బాయిపాలెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్క ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సర్వే నిర్వహించడం జరుగుతుం దని, ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్లైన్ ద్వారా పంపించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం ఖచ్చితమైన సమాచారం క్షేత్రస్థాయిలో సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు. సర్వే వివరాలను నిత్యం ఉదయం, సాయంత్రం పర్యవేక్షిస్తూ తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని తెలిపారు. కురవి మండల కేంద్రం,మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సంబంధిత నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యానికి సంబంధించి రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఇంకా ఎంత ధాన్యం రావాల్సి ఉంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.మరిపెడ మండలం, అబ్బాయిపాలెం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో రుచిక రమైన భోజనం అందించాలని, మంచి వాతావరణంలో విద్యబోధనలు అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో మెనో ప్రకారం పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, శ్యామ్, మ్యామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించాలని, గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు హెల్త్, పౌష్టిక ఆహారం అందించెందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని సూచించారు. మహబూబాబాద్ పట్టణంలో ఉన్న వెజ్, నాన్ వెజ్, ఫ్రూట్, ఫ్లవర్ మార్కెట్ ను సందర్శించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిప్యూటీ ఇంజనీర్ ఉపేందర్, కురవీ ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు





# ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలి

## విద్యుత్తు డిఈఈ వై.రాంబాబు

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్16,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని 132/33కేవి విద్యుత్ ఉప కేంద్రం అలాగే విద్యుత్ నియంత్రికల మరమ్మత్తు కేంద్రాలను విద్యుత్తు శాఖ డిఈఈ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు.విద్యుత్ కార్యాలయ ఆవరణలో పరిశుభ్రతను పాటించాలని సమస్యలతో వచ్చే వినియోగదారులైనా, అధికారులైనా ,విరామం లేకుండా ఫీల్ లో శ్రమించే విద్యుత్ సిబ్బంది అయినా కార్యాలయాలకు పనుల మీద వచ్చినప్పుడు ఇక్కడి వాతావరణంలో తమ సమస్యలు మర్చిపోయేలా ఆహ్లాదకర వాతావరణం ఉండే విధంగా చూడాలన్నారు. పచ్చదనం, పరిశుభ్రత పరిరక్షణకు,పచ్చని గడ్డితో కూడిన రకరకాల పూల మొక్కలను నాటాలన్నారు.సరిపడ విద్యుత్ సిబ్బంది లేకున్నా ఉన్న సిబ్బందితోనే వినియోగదారుల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. విద్యుత్ వినియోగదారులు గృహ,వాణిజ్య, బోరు బావులకు సంబంధించిన విద్యుత్ సరఫరా వినియోగపు చార్జీలను బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు చెల్లించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏడిఈ జి.లక్ష్మి



నారాయణ,ఘనపూర్ టౌన్ ఏఈ పి.శంకర్,సబ్ ఇంజనీర్ బి.హరిత,ఫోర్మెన్ వై.రాజేందర్,లైన్మెన్ వాసంశెట్టి.శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల విమర్శలకు చేతలతోనే సమాధానం

### ప్రజా పాలనలో సంక్షేమానికే పెద్దపీట

### గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

### చిల్లర విమర్శలకు ప్రజలే సమాధానం చెప్తరు

### మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు



వర్ధన్నపేట,16డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): ప్రతిపక్ష బీజేపీ,బిఆర్ఎస్ నాయకుల అబద్దపు ప్రచారాలు, విమర్శలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేతలతోనే సమాధానం చెప్తుందని మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు అన్నారు.సోమవారం వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండలంలోని నల్లబెల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బిర్రు రాజు తన స్వంత నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నలిగి విసిగిన ప్రజలు మార్పు కోరుకుని ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వంలో సంక్షేమానికే పెద్దపీట వేసి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు.బిఆర్ఎస్ పాలనలో చిద్రమైన గ్రామీణ వ్యవస్థను పునరుజ్జీవింపజేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని,బాద్యత కలిగిన పార్టీ కార్యకర్తలు సైతం అందులో బాగస్వాములుగా మారి గ్రామ సర్వతోముఖాభివృద్ధికి పాడుతున్నామని అన్నారు.గత ప్రభుత్వం లాగ కేవలం మాటలకే పరిమితం కాకుండా గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడంలో చేతల ప్రభుత్వంగా కాంగ్రెస్ ముందుకు పోతున్నదని అన్నారు.రాష్ట్రంలో ఏడాది పాలన పూర్తి చేసుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన కీలక హామీలను అమలు చేసే దిశగా పాలన సాగిస్తూనే ప్రజలకు అవసరమైన సంక్షేమాన్ని సాగిస్తున్నదని అన్నారు.రైతులకు రుణమాఫీ పేర 10 ఏండ్లు పాలించి ఒక్క రైతుకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేని బిఆర్ఎస్ దేశంలోనే కనివిని ఎరుగని రీతిలో ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు.కేవలం సంవత్సర కాలంలో రైతుల సంక్షేమానికి రూ. 50 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి రాష్ట్రంలో రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.అధే విధంగా రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేసే కార్యక్రమంలో భాగంగా కీలకమైన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు.బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను నిలువున ముంచిన కారణంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకున్న 10 నెలల్లోనే 55 వేలకు పైగా ఉద్యోగాలిచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.ఇచ్చిన మాట మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ సాగిస్తున్న పాలనను రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశిర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వానికి గ్రామాల్లో వచ్చే ఆదరణను చూసి ప్రతిపక్షాల నోరు మూతపడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్లయాకాంతం, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్,జక్కి గోపాల్, సోసైటి డైరెక్టర్ మల్యాల దేవెందర్,జన్నపురెడ్డి సంపత్రెడ్డి, ఎండీ జాఫర్,బిర్రు యాకయ్య, గిరగోని యాదగిరి,దొమకొండ ప్రబాకర్,శ్రీపాద శ్రీను,సోమల్ల కుమార్, బోడపట్ల కుమారస్వామి, తోపుచర్ల సంపత్రావు, ఆకారపు శంకర్,సోమల్ల మహేందర్, మేకల రాములు,ఆకారపు భిక్షపతి,జడ సాయిలు,దూడయ్య,జడ దూడయ్య.మేకల దేవేందర్, పిన్నింటి వెంకట్ రెడ్డి,మేకల కుమార్,బిర్రు సురేష్,బిర్రు భాస్కర్,ఆరెల్లి నాగరాజు,మరిపట్ల ప్రశాంత్,తాటికాయల నాగరాజు. గుండేటి శివకృష్ణ,బిర్రు రమేష్, గ్రామ రైతులు,కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల18న చాగల్లులో జూనియర్ కబడ్డీ జట్ల ఎంపికలు

### కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఛైర్మెన్ పోగుల సారంగపాణి



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్16, మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలురు, బాలికల కబడ్డీ జట్ల ఎంపికలు స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈ నెల 18న బుధవారం రోజున ఉదయం 10 గంటలకు నిర్వహించబడునని జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి, అధ్యక్షులు వై కుమార్ గౌడ్, ప్రధానకార్యదర్శి తోటకూరి గట్టయ్య, కోశాధికారి ఏదునూరు ఉప్పల య్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం సారంగపాణి మాట్లాడుతూ బాలికల జట్టుకు ఎంపిక అయిన క్రీడాకారిణిలు, తేది 22-12-2024 నుండి 25 /12 /2024 హకీంపేట్ స్పోరట్స్ స్కూల్లో యందు జరుగు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో జనగామ జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. అలాగే బాలుర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు తేదీ 27 /12/ 2024 నుండి 30 /12/ 2024 వరకు ,జనగామ జిల్లా యందు నిర్వహించబడు జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. అర్హతలు బాలుర బరువు 70 కేజీల లోపు ఉండాలనిబాలికల బరువు 65 కేజీల లోపు ఉండాలని తేదీ 12/ 1 /2005 రోజున ఆ తర్వాత రోజున జన్మించి ఉండాలన్నారు. క్రీడాకారులు, క్రీడాకారిణిల ఆధార్ కార్డు, ఎస్ఎస్సి ,మెమో ఒరిజినల్ తప్పకుండా సెలక్షన్ రోజున తీసుకురావాలని తెలిపారు. వివరాలకు 8919073358, 8074305735 నెంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



జఫర్ గడ్, డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో కాలువ శాంతమ్మ(65) అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం మండల కేంద్రానికి చెందిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తపరిచారు అలాగే శాంతమ్మ పార్థివ దేహం పై పూలమారలేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో కన్న సోమశేఖర్ పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వికలాంగుల సంక్షేమ సంఘం గణపురం మండల అధ్యక్షులుగా రవిందర్

గణపురం రూరల్ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల వికలాంగుల సంక్షేమ సంఘం గణపురం మండల అధ్యక్షులుగా పరుష రవిందర్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికయ్యారు. మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ విభాగం అధ్యక్షులు ముత్తినేని వీరయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ట్రెడ్ కార్పొషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో జయశంకర్ జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కోడారి సారయ్య ఈ ఎన్నిక జరిగింది మండల అధ్యక్షులుగా పరుష రవీందర్ ఉపాధ్యక్షులు హట్కాపురం భీష్మాచారి చాడ కృష్ణచార్య వెలగం రాజయ్య ప్రధాన కార్యదర్శి పుదరి రవీందర్ సహాయ కార్యదర్శి భూక్యా హరిలాల్ ప్రచార కార్యదర్శి గజ్జల తిరుపతి కోశాధికారి కుక్కముడి లింగయ్య గౌరవ అధ్యక్షులు గా సిరికొండ కృష్ణ సభ్యులుగా దుబ్బ సరోజన రామమూర్తి రాజయ్య రాగయ్య సాంబయ్య మొండి లు ఎన్నికయ్యారు మొండి ఈ కమిటీ ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్ గండ్ర పద్మ కావటి రజిత రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్ డబ్బేట రమేష్ లకు ఈ సందర్భంగా నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపింది





## కళాశాల విద్యార్థులకు శిక్షణ తరగతులు

చిట్యాల, డిసెంబర్ 16 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బి శ్రీదేవి అధ్యక్షతన నిజ జీవితంలో అనుభవాలు అనే కార్యక్రమాన్ని మూడు రోజుల అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నోడల్ కోఆర్డినేటర్ బి లక్ష్మణ్, జిల్లా కోఆర్డినేటర్ రవీందర్ గంగాధర చారి, సమ్మయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కాకూడదని, ఏ పరిస్థితు ల్లోనైనా ధైర్యంగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ధైర్యం విశ్వాసం రిలాక్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థుల మానసిక ఒత్తిడి తగ్గించడానికి విద్యార్థుల రిలాక్సేషన్ చేత మెడిటేషన్ చేయించారు. విద్యార్థులను మోటివేట్ చేస్తూ జీవితంలో ఉన్నత ఆశయాలను సాధించాలని సూచించారు. విద్యార్థులు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదు పై స్పందించాలి

### జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య:ప్రజల నుండి వచ్చిన ప్రతి పిర్యాదు పై స్పందించి , ప్రాధాన్యత ఇచ్చి ,చట్ట ప్రకారం పరిష్కారానికి చొరవ చూపాలని జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి,వారితో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో 16 మంది బాధితులు పిర్యాదు చేయగా, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఎస్పి అదేశించారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని

# ఆకస్మికంగా సందర్శించిన డిఎంహెచ్ఓ

జఫర్ గడ్, డిసెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జనగామ జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే మల్లికార్జున రావు ఆకస్మికంగా సందర్శించి తనకి చేశారు. డయాలసిస్ సెంటర్లో బాధితులకు అందుతున్న సేవలను వివరాలను అడిగి తెలుసుకున్నారు అలాగే ఔట్ పేషెంట్ ఇన్ పేషెంట్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు హాస్పిటల్ లో రోగులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని





పరిశీలించారు. ఈ సందర్భంగా సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు, రికార్డులు నిర్వహణ అంశాలపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం నేషనల్ హెల్త్ ప్రోగ్రాం పై సమీక్ష సమావేశాన్ని వైద్యాధికాలతో నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల అప్రమత్తంగా ఉండి వారికి మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కొత్తపేట ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు ఎన్నిక

చిట్యాల, డిసెంబర్ 16 మేజర్ న్యూస్: మండలంలోని కొత్తపేట గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు దొడ్డ శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెస్పి జిల్లా నాయకులు నేరెళ్ల ఓదెలు పాల్గొని మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నూతన గ్రామ కమిటీ నిర్మాణంలో భాగంగా గ్రామ కమిటీలు నిర్మాణం కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కమిటీలు ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ మహిళా కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మాలలకు కొమ్ముకాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఏ బి సి డి వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సావటి చంద్రయ్య, ఉపాధ్యక్షులు సావటి రామస్వామి, ప్రధాన కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, కార్యదర్శి చావటి సదయ్య, సహాయ కార్యదర్శి, చిలువేరి రాజయ్య, సంయుక్త కార్యదర్శి అంకిల భద్రయ్య, కోశాధికారి ఎర్ర విజేందర్, ప్రచార కార్యదర్శి చిలువేరు భద్రయ్య, ముఖ్య సలహా దారులు సావటి నరసయ్య. సావటి సమ్మయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో



మండల ప్రధాన కార్యదర్శి కట్కూరి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# చెరుకూరు చెక్ డ్యామ్ కాలువలో అక్రమ నిర్మాణాలు తొలిగించాలి

### పోడు పట్టాలకు పంట బ్యాంక్ రుణాలు ఇప్పించాలి

### ఆశ్రమ పాఠశాలల్లో గడువు ముగిసిన

### ఆహార పదార్థాలను నిషేదించాలి

### ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా కు వినతిపత్రం అందించిన

### ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి




వెంకటాపురం నూగూరు డిసెంబర్ 16 సూర్య మేజర్ న్యూస్ : వివిధ శాఖల అధికారులు లోపాయి కారంగా పని చేస్తూ ఉండడం తో షెడ్యూల్ ప్రాంతం పూర్తిగా తన అస్థిత్వాన్ని కోల్పోతోంది అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా దృష్టికి తీసు కెళ్లారు. సోమవారం వెంకటాపురం వాజేడు మండలాలకు కలిపి వెంకటాపురం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో గిరిజన దర్బార్ ఏర్పాటు చేశారు. ఏటూరునాగారం ఐటీడీ ఏ పి ఓ చిత్ర మిశ్రా గిరిజన దర్బార్ నిర్వహించారు. ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి రెండు మండలాలకు సంబందించిన పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలు ప్రాజెక్ట్ అధికారికి ఇచ్చారు. వాజేడు మండలం చెరుకూరు గ్రామం లో వలస గిరిజనేతరుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందని అన్నారు. చెరుకూరు చెక్ డ్యామ్ ప్రధాన కాలువకు అడ్డంగా వలస గిరిజనేతరులు కాలువని పూడ్చి ఇంటి నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. దీని కారణంగా రైతులకు వ్యవసాయానికి నీళ్ళు రావడం లేదన్నారు. సుమారు వంద ఎకరాలకు సాగు నీళ్ళు ఇచ్చే కాలువను పూడ్చి నిర్మాణాలు చేస్తున్న పంచాయతీ, రెవిన్యూ అధికారులు పట్టించు కోవడం లేదని ప్రాజెక్ట్ అధికారికి ఫిర్యాదు చేశామని అన్నారు. కోరం కనకయ్య పట్టా భూమిలో వలస గిరిజనేతరుడు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేస్తున్నారని దీన్ని తొలిగించాలని ప్రాజెక్ట్ అధికారిని ని కోరినారు. ఆశ్రమ పాఠశాలల్లో అమల్లోకి వచ్చిన కొత్త మెనూ సక్రమంగా అందేలా చూడాలని వినతిపత్రం లో పేర్కొన్నట్లు తెలియజేసారు. హానికరం అయిన రసాయనాలు కలిపి తయారు చేసిన బకెట్ పెరుగు పిల్లలకు పెట్టొద్దన్నారు. అందుకు బదులుగా గ్రామీణ ప్రాంతాల రైతుల నుండి పెరుగు చేకరించి విద్యార్థులకు పెట్టాలని కోరినట్లు తెలిపారు.రోగాల భారిన పడి చనిపోయిన కోళ్ల చికెన్ అనారోగ్యానికి గురైన జంతువుల మటన్ టెండర్ ఏజెన్సీ వాళ్ళు విద్యార్థులకు పెడుతున్నట్లు చిత్త మిశ్రా కు వివరించారు. దీని కంటే గిరిజన యువతకు ఉపాధి కల్పించే విధంగా నాటు కోళ్ల ఫామ్ ఏర్పాటు చేసి మంచి మాంసాన్ని గిరిజన విద్యార్థులకు అందించాలన్నారు. గడువు ముగిసిన ఆహార పదార్థాల పైన నిఘా పెట్టాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఉన్నప్పటికీ బ్యాంక్ అధికారులు పంట రుణాలు ఇవ్వడం లేదని రైతులు ప్రాజెక్ట్ అధికారి ముందు తమ గోడు వెళ్ళబుచ్చారు. సింగిల్ లైన్ పరిపాలన అధికారాన్ని గిరిజన ప్రాంత రక్షణకు ఉపయోగించాలని కోరినట్టు నర్సింహా మూర్తి తెలియ పర్చారు. గిరిజన ప్రాంతం లో ఉన్న ఏ ప్రభుత్వ శాఖా పని చేయడం లేదన్నారు. వాజేడు, మండలం లో రెవిన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు గిరిజనేతరులతో లోపాయి కారంగా ఉంటూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని చిత్త మిశ్రా కు ఫిర్యాదు చేశారు. వీరి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు... ఎస్టీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని, కలిపాక ముత్తారం గిరిజన గ్రామాల పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించాలని ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ ప్రాజెక్ట్ అధికారిణి కోరినారు. ఈ కార్యక్రమం లో నాయకులు కుంజ మహేష్, రవి, యుగంధర్, గిరిజన రైతులు పాల్గొన్నారు

# వడ్డీ వ్యాపారం.. పేదోడిపై భారం..!

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 16 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండలంలోఎలాంటి అనుమతులు లేకుండా ఫైనాన్స్ దందా నడుస్తోంది. 30 నుంచి 50 మంది వరకు ఈ దందాలో ఉన్నారని సమాచారం. ఇందులో గిరిగిరి దందా నడిపే వారే అధికంగా ఉంటారు. వీరిని ఎక్కువగా చిరువ్యాపారులు ఆశ్రయిస్తారు. రూ.10 వేలు అప్పుగా కావాలనుకున్న వారికి రూ.వెయ్యి కోత విధించి రూ.9 వేలు ఇస్తారు. వీరి నుంచి రోజుకు రూ.500 చొప్పున 20 రోజుల్లో రూ.10 వేలు వసూలు చేస్తున్నారు. మరికొంతమంది వంద రూపాయలకు రూ.4 నుంచి రూ.5 చొప్పున వడ్డీ వసూళ్లకు పాల్పడుతున్నారు.ఏటీఎం తీసుకుంటారు..వడ్డీ వ్యాపారం చేసే వారిలో ముఖ్యంగా మండలంలోనే ఎక్కువ మంది ఉన్నారు. వీరంతా రూ.లక్షల్లో అప్పులు ఇస్తున్నప్పుడు డబ్బులు తీసుకున్న వారి వద్ద ఖాళీ చెక్కులను తీసుకుంటున్నారు. అవి లేకపోతే స్థిరాస్తి డాక్యుమెంట్లు, ఇంటి పత్రాల వంటి విలువైన వాటిని వ్యాపారులు కుదవ పెట్టుకుంటున్నారు. ఏటీఎం కార్డులు దగ్గర పెట్టుకుంటున్నారు. అప్పు తీసుకున్న వారు సమయానికి వడ్డీ చెల్లించకుంటే వడ్డీ పైసలు ఏటీఎం ద్వారా డ్రా చేసుకుంటున్నారు. స్థిరాస్తి డాక్యుమెంట్లను కుదవ పెట్టిన వారు సకాలంలో అప్పులు తీర్చకపోతే వడ్డీ వ్యాపారులు ఆస్థిరాస్తిని తమ పేరున రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వడ్డీ వ్యాపారుల్లో ఎక్కువగా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులే ఉన్నట్లు విమర్శలు వస్తున్నాయి.

### వారంతపు వడ్డీ వ్యాపారం.

మండలంలోని కొన్ని పల్లెల్లో వారంతపు వడ్డీ వ్యాపారం కొనసాగుతోంది. ఆది, శుక్రవారం తప్ప మిగతా రోజుల్లో ఊరూరా తిరిగి అధిక వడ్డీలకు



అప్పులు ఇస్తున్నారు. డబ్బులు అత్యవసరం ఉన్న వారికి రూ.10వేలు కావాలంటే వడ్డీ వ్యాపారి రూ.200 కోత విధించి రూ.9,800లు అప్పుగా ఇస్తున్నారు. ప్రతి సోమవారం చొప్పున అప్పు తీసుకున్న వారు వారానికి రూ.600 చొప్పున 20 వారాల పాటు చెల్లించాలి. అప్పులు తీసుకున్న వారు రెండు, మూడు వారాల పాటు అప్పు చెల్లించకుంటే మరోసారి అప్పు కావాలంటే ఇవ్వకపోగా ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటనలు ఉన్నాయని పలువురు పేర్కొన్నారు.




## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

వర్ధన్నపేట,16డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బెల్లం కార్తీక్ ఆవిష్కరించారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఏబీవీపీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బెల్లం కార్తీక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర 43వ రాష్ట్ర మహాసభలు ఈనెల 23,24,25 తేదీలలో సిద్దిపేటలో జరుగనున్నట్లు తెలిపారు.ఈ మహాసభలకు వర్ధన్నపేట బాగ్ నుండి విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వర్ధన్నపేట ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నగర కార్యదర్శి జీవన్,సంయుక్త కార్యదర్శి సన్నీ,కార్యకర్తలు జశ్వంత్,హర్షవర్ధన్,శివాజీ, రోహిత్,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖోఖో ఛాంపియన్ షిప్ నిర్వహణకు రూ.50వేల విరాళం



గీసుగొండ డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) వచ్చే నెల 8వ తేది నుంచి 11వ తేది వరకు గీసుకొండ హైస్కూల్ లో జరుగనున్న 57వ రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖోఖో ఛాంపియన్ షిప్ నిర్వహణకు, గీసుకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ – గీత దంపతులు రూ50వేల ఆర్థిక సహాయాన్ని, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రాంబాబుకు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఖోఖో వరంగల్ జిల్లా అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ వీరగొని స్వప్న, టోర్నమెంట్ సలహాదారు కర్ణకంటి రాంమూర్తి పాల్గొన్నారు.




## ఇంటర్నేషనల్ జ్యోతిష్య అవార్డుల లో గురుబ్రహ్మాచార్యులకు ఆస్ట్రాలజీ అవార్డు అందజేత

పర్వతగిరి ( డిసెంబర్ 16 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండలం చింత నెక్కొండ కు చెందిన మియాపురపు గురుబ్రహ్మాచార్యుల మరియు వారి బృందం ఇంటర్నేషనల్ జ్యోతిష్య వాస్తు సదస్సు లో పాల్గొన్నారు . తమిళనాడు లోని పాండిచ్చేరిలో ఆధ్యాత్మిక మూడవ ఇంటర్నేషనల్ జ్యోతిష్య అవార్డుల్లో గురు బ్రహ్మాచార్యులకు వైదిక్ జ్యోతిష్య వాస్తు ఆస్ట్రాలజీ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ అవార్డు తనను గుర్తించి ఇచ్చినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పర్వతగిరికి చెందిన ఆకోజు రాము కూడా అందుకున్నారు తమ ఇరువురికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.



# తెలంగాణలో బీజేపీ జెండా ఎగురేయడమే లక్ష్యం

## బీజేపీ పరకాల అసెంబ్లీ కన్వీనర్ -ములుక ప్రసాద్ వాజ్ పాయ్

గీసుగొండ డిసెంబర్16 మేజర్ న్యూస్ (సూర్య) రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగిరేయడమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీజేపీ పరకాల అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్ అన్నారు.భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ,జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు పార్టీ సంఘటన పర్వ్ సంస్థాగత ఎన్నికల నియామకంలో భాగంగా సోమవారం గీసుకొండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గీసుకొండ గ్రామంలోని బూత్ నెంబర్లు 159, 160, 161 లకు నూతన బూత్ కమిటీ అధ్యక్షుల నియామకపు ప్రక్రియకు పరకాల నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్ వాజ్ పాయ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సూచించిన ఆదేశాల మేరకు గ్రామంలోని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్త సోదరులు బీజెపి కుటుంబ సభ్యులు అందరూ సమావేశమై,అభిప్రాయ సేకరణ జరిపి నూతన బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులుగా 159 వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా పాకనాటి శ్రీకాంత్,160 వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా చాపర్తి నవీన్ ,161 వ బూత్ అధ్యక్షుడిగా కోట అనిల్ ఎన్నుకున్నట్లు తెలిపారు.అనంతరం నూతన బూత్ కమిటీ అధ్యక్షులు పాకనాటి శ్రీకాంత్ ,చాపర్తి నవీన్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండాను గ్రామ గ్రామాన ఎగిరవేయాలని తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకో రావడమే లక్ష్యంగా ప్రతి కాషాయ కార్యకర్త



పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పరకాల సీనియర్ నాయకులు కత్తి రమేష్, కందికొండ రాజు, కత్తి వెంకటేశ్వర్లు,కందికొండ ప్రదీప్,చాపర్తి అనిల్, పొగాకు సదానందం, ముల్క సత్యనారాయణ ,బోడకుంట్ల ప్రభాకర్,కోట ఏలియా, పసుల దేవేందర్ ,శ్రీకాంత్ స్వామి యువ నాయకులు వటుకుల గోపి,శ్రీరామోజు విక్రమచారి,పులిచేరి రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసు చేదించిన పోలీసులు



## భూ వివాదమే కారణమని దర్యాప్తులో గుర్తింపు

## సారయ్య హత్య కేసులో ఐదు మంది అరెస్ట్

## డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి

కాటారం, డిసెంబర్ 16, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం దేవరంపల్లి ఈనెల 14వ తేదీన జరిగిన హత్య కేసును పోలీసులు చేదించారు. ఈ హత్యకు భూ వివాదమే కారణమని దర్యాప్తులో గుర్తించారు. సోమవారం పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు, ఎస్ ఐ అభినవ్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. డీఎస్పీ కథనం మేరకు మృతుడు మారుపాక సారయ్య అతని సోదరుల మధ్య గత కొంతకాలంగా భూ వివాదం ఉంది, మారపాక సారయ్య తండ్రి నుండి వచ్చిన భూమిని సమానంగా పంచుకోగా, మారపాక సమ్మయ్య నుండి రెండు గంటల భూమి, అతని సోదరుడు భార్య అయిన మారపాక లక్ష్మి నుండి మూడు గంటల భూమిని ఇస్తామని గత ఫిబ్రవరి నెలలో గ్రామ పెద్దల సమక్షంలో నిందితులు అంగీకరించారు. కానీ మృతునికి ఇవ్వలేదు. ఈ ఐదు గుంటల విషయం లో మీ కుటుంబ సభ్యుల మధ్య గ్రామ పెద్దల సమక్షంలో ఈనెల 14వ తేదీన దేవరంపల్లిలో పంచాయతీ నిర్వహించారు. ఈ పంచాయతీలో నిందతులు ఆ భూమి ఇవ్వడానికి అంగీకరించలేదు. దీన్ని మనసులో పెట్టుకొని నిందితులు పథకం ప్రకారం మృతుడి కుటుంబ సభ్యులను చంపాలనే ఉద్దేశంతో కారంపూడి ఇనుప సుత్తి, ఇనుప పైపు, గొడ్డలితో మృతిడి మెడ, తలపై విచక్షణ రహితంగా దాడి చేయడంతో సారయ్య మృతి చెందాడు. దాడి నుండి మరపాక శ్రీరామ్ త్రుటిలో తప్పించుకొని పారిపోయాడు. సారయ్యను అడ్డు తొలగించాలని పథకం తోనే దాడి చేసి చంపేశారు. ఈ మేరకు దానికి పాల్పడిన మారుపాక సమ్మయ్య, మారుపాక అంజి, మారుపాక లక్ష్మి, మారుపాక స్వప్న లను అరెస్టు చేశారు. మరో నిందితుడు మైనర్ బాలుడిని సి సి డబ్ల్యూ సి ముందు హాజరు పరచనున్నట్లు తెలిపారు. నిందితులు వినియోగించిన మారుణయుధాలను స్వాధీనం చేసుకున్నారు.హత్య కేసును చేదించిన సీఐ నాగార్జున రావు, ఎస్ ఐ అభినవ్, పోలీసు సిబ్బంది వెంకటేశం, టి హరికుమార్, ఇ లవన్, ఎం లక్ష్మీరాజు, వి ప్రసాద్, టి తిరుపతి, కే రఘు, ఎస్ జంపన్న లను డీఎస్పీ అభినందించారు.భూవివాదాలు, వ్యక్తిగత వివాదాలు ఉన్నవారు సామరస్యంగా సివిల్ కోర్టులో గాని, రెవెన్యూ అధికారుల ద్వారా గాని పరిష్కరించుకోవాలని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.



## అయిలినేని నవీన్ రావు లైఫ్ టైం అచీవ్మెంట్ జాతీయ అవార్డు

కాటారం, డిసెంబర్ 16, మేజర్ సూర్య న్యూస్: కాటార మండలం దేవరాంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నవీన్ రావుకు లైఫ్ టైం అచీవ్ మెంట్ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. నవీన్ రావు గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రంగాల్లో అందిస్తున్న సేవలను గుర్తించి ఆయనకు లైఫ్ టైం అచీవ్ మెంట్ జాతీయ అవార్డు 2024 సంవత్సరం గాను ఎంపికయ్యారు. ఈనెల 15వ తేదీన న్యూఢిల్లీలో ఆంధ్ర ఆడిటోరియంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ చైర్మన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబ్రహ్మనియన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందు తీసుకోకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవలకు, రచయితలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు, ఈ అవార్డులు అందజేసినట్టు తెలిపారు. అవార్డు అందుకున్న నవీన్ రావు మాట్లాడుతూలైఫ్ టైమ్ అచీవ్ మెంట్ నేషనల్ అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ కు ధన్యవాదములు తెలుపుతూ సమాజ సేవ కార్యక్రమం లో నిరంతరం పాల్గొని, బడుగు బలహీన వర్గాలను చైతన్యం చేస్తానని, వారిని అన్ని విధాలుగా వారి హక్కుల కోసం పోరాడుతానని, వారికీ ఎల్లవేళల తన సహాయం ఉంటుందని నవీన్ రావు అన్నారు. అవార్డు ఎంపిక కావడం పట్ల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పత్రిక ప్రకటనలో వర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా సంగినేని భీమరాజు



వర్ధన్నపేట,16డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా సంగినేని భీమరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం వర్ధన్నపేట ఇల్లంద గ్రామంలోనీ ముదిరాజ్ ఇలవ్వెన శ్రీ పెద్దమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాల ప్రాంగణంలో రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి పల్లెబోయినా అశోక్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు బయ్య స్వామి, ప్రధాన కార్యదర్శి పులి రజినీ కాంత్ చేతుల మీదుగా ఇల్లంద గ్రామానికి చెందిన సంఘినేని భీమ్ రాజ్ ముదిరాజ్ నీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించి, కుల సభ్యుల సమక్షంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముదిరాజుల సంక్షేమం కోసం, వారి అభివృద్ధికై పాటుపడుతానని తెలిపారు. అనంతరం భీమరాజు మాట్లాడుతూ ముదిరాజుల హక్కుల కొరకు, అన్ని వర్గాలను కలుకుని ముందుకు సాగుతానని, అందుకు నా శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. నా నమ్మకముంచి ఈ భాడత్యతను అప్పగించిన నాయకులకుల కు, కులభందువులకు కుతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్, కార్యదర్శి పల్లెబోయినా అశోక్, అర్బన్ జిల్లా అధ్యక్షుడు బయ్యా స్వామి, ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్, వరంగల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ చొప్పరీ సోమయ్య రూరల్ అధ్యక్షుడు పొన్నం మొగిలి, వరంగల్ యువ అధ్యక్షుడు అమర్ చంద్, ఎన్ ఆర్ ఐ అధ్యక్షుడు రాజ్కుమార్, వరంగల్ జిల్లా కార్యదర్శి నీరతి సదానందం, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు బిళ్ళ శివ శంకర్, కుల పెద్దలు సుంకరి సాంబయ్య, పిట్టల భాస్కర్, పిట్టల కుమారస్వామి, కొండ ఉప్పాలయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు సుంకరి స్వామి, ఉపాధ్యక్షులు మాట్టేపెల్లి సుభాష్, డైరెకర్లు సుంకరి భిక్షపతి, బొల్లా సదానందం, కుల సభ్యులు అంబటి ఎల్లాస్వామి, కొండ సందీప్, అన్నెబోయిన రాజు, ముద్రబోయిన సంబరాజు, సంఘినేని సుధాకర్, సుంకరి బాబు, బస్స వెంకటనరసు, కుమ్మం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం!
### - కేరళ తరహాలో ఇందిరమ్మ ఇంటికి 10 లక్షలు ఇవ్వాలి
### - సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య



మరిపెడ,డిసెంబర్ 16,మేజర్ న్యూస్(సూర్య):జెమిలి ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు.మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో సోమవారం సిపిఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం సీనియర్ నాయకులు నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అలవాల వీరయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెమిలి ఎన్నికలను 23 పార్టీలు 233 మంది ఎంపీలు వ్యతిరేకిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొండిగా వ్యవహరిస్తూ కేంద్ర ప్రభుత్వం బలవంతంగా బిల్లు పాస్ చేయాలని కుట్రలు చేస్తుందని వీరయ్య ధ్వజమెత్తారు. 2374 కోట్ల రూపాయలు దేశ సంపదను దోచుకొని దేశానికి మచ్చ తెచ్చిన గుత్తాపెట్టుబడిదారుడు ఆదాని ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని వీరయ్య కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.77 స్వతంత్ర భారతవాని లో బిజెపి అధికారంలోకి వచ్చినంక పదేండ్ల కాలంలో 100 లక్షల కోట్లు అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. ఈ దేశంలో సంపద సృష్టించిన కార్మికులు మరో పక్క అర్ధాకలితో అలమటిస్తుంటే..దేశాన్ని దోచుకున్న 382 మంది పెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇచ్చిందని ఇది ఎక్కడి నీతిఅని ఈ దేశం ఎటువైపు పోతుందని ప్రశ్నించారు.? 12 లక్షల రూపాయలు కేటాయిస్తే దేశంలో ఉన్న రైతులందరికీ అప్పులు మాపి చేయవచ్చని ప్రభుత్వానికి గుర్తు చేశారు. దేశంలో ఉన్న వ్యవసాయ కూలీలకు దినసరి కూలి 600 రూపాయలు చెల్లించిన రెండు లక్షల కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు.దేశాన్ని అధోగతి పాలు చేస్తూ ఆర్థిక సంక్షోభం వైపు పాలకులు మళ్ళిస్తున్నారని విమర్శించారు.77 సంవత్సరాల కాలంలో బిజెపి,కాంగ్రెస్ విధానాలపై ప్రజలు విసిగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి ఉద్యోగ ఉపాధి దెబ్బతింటుందన్నారు. దేశంలో ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న కాలంలో మన దేశం మరో శ్రీలంక తరహాలో కమ్యూనిస్టులు వామపక్ష ప్రభుత్వం అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎంతో దూరం లేవన్నారు.కార్మికులు ఉద్యోగ వర్గాలు కన్నెరచేస్తే ఈ ప్రభుత్వం కుప్ప కూలిపోతుందన్నారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చి ప్రథమ వార్షికోత్సవం నిర్వహించుకుం టున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను ఆవిరి చేసే విధంగా చూస్తుందన్నారు.పేదలకు ఇస్తామన్న ఇండ్లు ఇవ్వకపోగా జాక్యం చేస్తుందన్నరు.కేరళ వామపక్ష ప్రభుత్వం తరహాలో ప్రతి ఇంటికి 10 లక్షల రూపాయలు గృహ నిర్మాణానికి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పేదోడి ఇంటి కోసం 10 లక్షల రూపాయలు కేటాయించి చెల్లిస్తామని ప్రకటించిన కేరళవామపక్ష ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పినరన్ విజయన్ కు ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుండాగానీ మధుసూదన్, మండల నాయకులు బాణాల రాజయ్య,జిన్నా లచ్చయ్య, కొండ ఉప్పలయ్య,గ్రామ సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న,కామీడ్ల వెంకన్న, జినక సైదులు,జామ్మూర్తి, జిన్నా మాధవి,నందిపాటి ఉప్పలమ్మ, సుజాత,శ్రీదేవి, తదితరులు ఉన్నారు.

# పలువురికి మార్గదర్శకులు సాయి సాకేత్,కీర్తనలు



### నూతన వధూవరులచే హాకీస్టిక్స్ పంపిణీ...

కేసముద్రం, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన హాకీ క్రీడాకారులకు నూతన వధూవరులైన పెండ్లి సాయి సాకేత్, కీర్తన లు రూ.8 వేల విలువైన హాకీ స్టిక్స్ బహూకరించారు. వివరాలలోకి వెళితే.. కేసముద్రం స్టేషన్ కు చెందిన రావుల పరమేశ్వర్ (చిన్ని) , నర్మద దంపతుల కుమార్తె కీర్తన వివాహం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన పెండ్లి అశోక్,అనిత దంపతుల కుమారుడు సాయి సాకేత్ తో ఈనెల 14వ తేదీన జరిగింది. వివాహం పురస్కరించుకొని నూతన వధూవరులు తమకు క్రీడలపై ఉన్న మక్కువతో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సోమవారం క్రీడాకారులకు హాకీ స్టిక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పెండ్లి అశోక్ మాట్లాడుతూ... క్రీడాకారులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని,లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, పాఠశాల పిడి కొమ్ము రాజేందర్ తోపాటు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసి యేషన్ జాయింట్ సెక్రటరీ రావుల మురళి, రావుల రమేష్, నాగనబోయిన వెంకటేశ్వర్లు,ముత్యాల శివకుమార్, తోట మధుసూదన్,తేరాల శ్యాం కుమార్, రావుల గంగాధర్, అల్లం సురేష్, షేక్ సర్దర్ అలీ తోపాటు పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా భావం పెంపొందించుకోవాలి



### జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అంద్రు రవీందర్ రెడ్డి
### దివంగత మాధవ పెద్ది అనసూయ, శేషారెడ్డి జ్ఞాపకార్థం 10వ,తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణి

కేసముద్రం, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య):ప్రతి ఒక్కరూ సేవా భావం పెంపొందించుకోవాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అంద్రు రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మాధవ పెద్ది గోపాల్ రెడ్డి దివంగత మాధవ పెద్ది అనసూయ శేషారెడ్డి జ్ఞాపకార్థం పెనుగొండ జడ్పీ హైస్కూల్ లోని10వ,తరగతి విద్యార్థులకు రూ.15 వేల విలువైన ఆల్ ఇన్ వన్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఈఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...అభ్యసన సామర్థ్యాలు నేర్చుకోవడం లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్రయత్నించాలని, రానున్న పదవ తరగతి వార్షిక ఫలితాలలో మానుకోట జిల్లాను అగ్రభాగాన నిలపాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు నిర్వహించే చాప్టర్ వైస్ పరీక్షలకు ప్రతి విద్యార్థి తప్పనిసరిగా హాజరుకావాలని, విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకొని10వ,తరగతి వార్షిక ఫలితాలలో అగ్రశ్రేణి ఫలితాలు సాధించాలని డిఇఓ రవీందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా గోపాల్ రెడ్డిని డిఇఓ అభినందించారు.



**మాధవ పెద్ది గోపాల్ రెడ్డి అభినందనీయులు...**
**ఎంఈఓ కాలేరు యాదగిరి...**

పెనుగొండ జడ్పీ హైస్కూల్లోని పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేసిన మాధవ పెద్ది గోపాల్ రెడ్డి అభినందనీయులు అని పెనుగొండ హైస్కూల్ హెచ్ఎం,మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు.విద్యార్థులు ఆల్ ఇన్ వన్ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని, ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు చక్కని పేరు తేవాలని ఎంఈఓ కాలేరు యాదగిరి విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీజీ మందుల శ్రీరాములు, దాత మాధవపెద్ది గోపాలరెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ షమినా బేగం,స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి , కార్యదర్శి కృష్ణయ్య, గ్రామస్థులు ఉపేందర్ రెడ్డి,వీరస్వామి,పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య,గురునాథ రావు,హుస్సేన్, భీముడు, వెంకటగిరి ,భాస్కర్,సత్యం రవికుమార్, శ్రీనివాస రావు,మల్లేశం,వీరేందర్ , భాగ్యలక్ష్మి విజయ్ చందర్ పాల్గొన్నారు.

# భళా ప్రజా సేవకుడా



### మండల ప్రజలు మరిచిపోని జ్ఞాపిక

### అంబులెన్స్ కు పూజలు చేసిన నాయకులు

మొగుళ్ల పల్లి డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య ) భళా ప్రజా సేవకుడా... మొగులపల్లి మండల ప్రజలు మర్చిపోలేని జ్ఞాపీక అంబులెన్సు అని,మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశం ప్రకారం సాంబమూర్తి దేవాలయంలో అంబులెన్స్ కు ( 108) వాహనానికి మండల నాయకులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పండితులు భైరవభట్ల శర్మ ప్రత్యేక పూజలు గావించారు.ఈ సందర్భంగా చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆపద వస్తే నేనున్నానని 108 లాగా పనిచేసిన నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయే విధంగా మొగుళ్ల పల్లి మండలానికి ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గత రెండు రోజుల క్రితం భూపాలపల్లి జిల్లాలోని 108 ప్రారంభించడం జరిగిందన్నారు . గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామిని తూచా తప్పకుండా ఒక సంవత్సరంలోనే మొగుళ్ళపల్లి మండల ప్రజలకు ఏ ఆపద వచ్చినా 108కు ఫోన్ చేస్తే పది నిమిషాల్లో వారిని గమ్య స్థలం చేరుకునే విధంగా అంబులెన్స్ కల్పించడం హర్షినీయమన్నారు .గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి పట్టించుకోకపోవడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరము తిరగకముందే మండల ప్రజల ఆపదలో నేనున్నానని భరోసా కల్పించే గొప్ప కార్యక్రమం ఈరోజు మండలంలోని ప్రజలు సంతోషకరంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని పోరండ్ల నాగరాణి, తక్కలపల్లి రాజు,క్యా త రాజు రమేష్, నడిగోడి రాము, బో ల్లపల్లి రాములు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ అప్పయ్య





కమలాపూర్, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య:ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాలను పరిశీలించారు, ల్యాబ్, ఫార్మసీ, థియేటర్, వార్డు రూము, ఓపి, లను పరిశీలించారు. అనంతరం భీంపల్లి ఆయుష్ ఆరోగ్య మందిరాన్ని, పరిసరాలను పరిశీలించారు, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.ఉప్పల్ ఆయుష్ ఆరోగ్య మందిరం నిర్మాణాన్ని, పరిసరాలను పరిశీలించారు. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రోగులకు అందిస్తున్న సేవలు, హైపర్ టెన్షన్, డయాబెటిస్ , క్యాన్సర్ మొదలైన వ్యాధిగ్రస్తుల వివరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పల్, బీంపెల్లి, గుండేడు, ఉప్పల్ ఆయుష్ ఆరోగ్య మందిరాల డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



### ఐ ఎఫ్ టి యు అనుబంధ

### తెలంగాణ,ఆదర్శగ్రామపంచాయతీయూనియన్ రాష్ట్ర కన్వీనర్, శివ బాబు

కొత్తగూడ డిసెంబర్ 16 (మేజర్ న్యూస్ ( సూర్య) కొత్త గూడమండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ యూనియన్ కొత్తగూడ మండల సభ గుగ్గిళ్ళ వెంకన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సభకు ముఖ్య అతిథులుగాశివబాబు తెలంగాణఆదర్శ గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మరియు ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ లు హాజరై ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఎనిమిది గంటల పనిని అమలు చేయాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేసి మున్సిపల్ కార్మికుల లాగానే వేతనం ఇవ్వాలని వారు ప్రభుత్వాని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 51 ని వెంటనే రద్దు చేయాలి. ఈ జీవో మూలంగా పంచాయతీ కార్మికులను అన్ని పనులు చేయించడం నీళ్లు వేయడం, కరెంటు పని, డ్రైవర్ సఫాయి పనులుచేపిస్తూన్నారని,కారోబార్/ బిల్లు కలెక్టరులకుప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని చలికాలంలో కార్మికులకు రెండు చలి కోట్లు ప్రభుత్వమే ఇవ్వాలని వారు



డిమాండ్ చేశారు.అనంతరం ఐ ఎఫ్ టి యు అనుబంధ తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక యూనియన్ కొత్తగూడ మండల నూతన కార్యవర్గాన్ని 15 మందితో ఏకాగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు గాకల్తీరమణయ్య.ఉపాధ్యక్షులు కల్తీ సుమన్, ప్రధాన కార్యదర్శి ఇర్ప శ్రీను, సహాయ కార్యదర్శి ఐలబోయిననరేష్,కోశాధికారిచెన్నూరివేణులనుఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కొత్తగూడ ఏరియాకార్యదర్శి పసునూరిరాజమల్లు,గ్రామపంచాయతీ కార్మికులుఆలూరి సాంబయ్య, ముసుకు రమేష్, సారక్క, కల్తీ రమణయ్య, ఇర్ప శ్రీను, సుమన్, కవిత, స్వరూప, బిక్షపతి, భద్రయ్య, ఎస్.కె నవీన్,సాబ్, వాసం పాపయ్య, ధర్మయ్య,మురళి,అజయ్, సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

## టి వి ఏ సి జే ఏ సి ఆధ్వర్యంలో

## చలో ఇందిరా పార్క్ ధర్నా



మొగుళ్లపల్లి డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య )తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని కోరుతూ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద శాంతియుత ధర్నా కార్యక్రమం ను విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు జెన్కో మరియు ఎన్పీడీసీఎల్ లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు పెద్ద మొత్తంలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ జిల్లా టి వి ఏ సి జేఏసీ కన్వీనర్ మోత్కూరి కోటి, చైర్మన్ తిప్పారపు రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ అర్జీజన్ కార్మికుల సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనైనా తమ సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వారి వెంట విద్యుత్ ఆర్జీజన్ కార్మికులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకేపొలంబాట

## వ్యవసాయ లైన్ల ఇబ్బందులపై ఫోకస్ రైతుల

## అవగాహన సదస్సు

## మహబూబాబాద్ డీఈ విజయ్ కుమార్



కొత్తగూడ, డిసెంబర్ 16 (మేజర్ న్యూస్ (సూర్య) వ్యవసాయ రంగానికి మెరుగైన, నాణ్యత గలకరెంటునుఅందజేయడము, మరియు వ్యవసాయ లైన్ల ఇబ్బందులపై రైతులకు అవగాహన కల్పించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట తో రైతు సోదరులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని మహబూబాబాద్ డి ఈ విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నాడు కొత్తగూడ మండలం లోని కొత్తపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ కొత్తగూడ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు పొలం బాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీ ఈ విజయ్ కుమార్ హాజరయ్యారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విద్యుత్ శాఖ ద్వారా కరెంటు ఆదా చేసుకోవడానికి కెపాసిటర్లు వాడినట్లయితే ఇలాంటి ప్రయోజనం వస్తుందో వారికి వివరించారు..తమ వ్యవసాయ బోరుపావుల వద్ద ఎలాంటి సమస్యలు ఉన్న స్థానిక లైన్మెన్ కు సమాచారం ఇచ్చి విద్యుత్ సమస్యను పరిష్కరించుకోవాలి కానీ, స్వధాగా విద్యుత్ స్తంభాలను ఎక్కరాదని వారు పేర్కొన్నారు. కెపాసిటర్లు పెట్టుకున్నా రైతులకు విద్యుత్ ఆదా కావడమే కాకుండా కరెంటు తక్కువగా వాడటం జరుగుతుందని, బోరు బావులు చెడిపోకుండా ఉంటాయని వారు వివరించారు.రైతులు కెపాసిటర్లు కొన్న తర్వాత విద్యుత్ సిబ్బందికి తెలియజేస్తే పొలం వద్దకు వచ్చి బిగిస్తారన్నారు.. ఈ కార్యక్రమం లో ఏడీ కవిత, లైన్ ఇన్స్పెక్టర్ మన్సూర్ అలీ, లక్ష్మీనారాయణ, హైమద్ పాషా,సురేష్,లక్ష్మీనారాయణ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెంచరామి శాఖ భారత్

## గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి...?

## ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లాఅధ్యక్షులు

## ఎలుకటి రాజయ్య మాదిగ



మొగుళ్లపల్లి డిసెంబర్16 మేజర్ న్యూస్ (సూర్య) మొగుళ్ళపల్లీ మండలంలో భారత్ గ్యాస్ ఏజెన్సీ నుండి కస్టమర్ల అనుమతి లేకుండ వారిని చిట్యాల మండలం లోని వెంచరామిలో కొత్తగా ఏర్పడ్డ శాఖకు కి బదిలీచేసి కస్టమర్స్ కి ప్రభుత్వ సబ్సిడీ అందకుండా చేస్తున్న వెంచరామి శాఖ భారత్ గ్యాస్ ఏజెన్సీని గుర్తింపు ని వెంటనే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ డిమాండ్ చేసారు. ఏజెన్సీ రిజిస్ట్రేషన్ మొగుళ్ళపల్లీ శాఖలో ఉన్నప్పుడు సబ్సిడీ డబ్బులు అందగా వెంచరామి శాఖకు బదిలీ చేయగానే సబ్సిడీ రాక పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు...ఇట్టి విషయంపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి గ్యాస్ ఏజెన్సీ పై విచారణ జరిపించి బాద్యులపై చర్యలు తీసుకోవాలని, భాదితులకు ప్రభుత్వ గ్యాస్ సబ్సిడీ డబ్బులు అందేలా చూడాలని కోరారు ..లేని పక్షంలో పెద్ద ఎత్తున భాధితుల పక్షాన ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

# గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్







**గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్**

**జిల్లాలో 21 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో ముగిసిన గ్రూప్-2పరీక్ష.**

**పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు**

**సెక్షన్163 బి ఎన్ ఎస్ ఎస్ (144సెక్షన్)అమలు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16,మేజర్ న్యూస్ (సూర్య ):గ్రూప్ -3 రాత పరీక్షలకు సంబంధించి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పరిశీలించారు. పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ను ఎస్పీ పరిశీలించారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మరియు పాఠశాల, ఫాతిమా హై స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఆయన అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు.

అనంతరం ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 21 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు

# ఎమ్మెల్యే గండ్రకు పాలాభిషేకం



మొగుళ్ల పల్లి డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య ) ఇచ్చిన మాట తప్పకుండా ఏడాది కాలంలోనే మొగుళ్ల పల్లి మండలానికి ప్రత్యేక అంబులెన్స్ తీసుకువచ్చిన భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేపట్టారు.

ఈ సందర్భంగా జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు మాట్లాడుతూ నిరంతర ప్రజా సేవకుడు , మాట తప్పని మడమ తిప్పని నైజం , ఆపదలో ఉన్నావంటే నేనున్నా అంటూ భరోసా కల్పిస్తూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్న గండ్ర సత్యనారాయణరావు సేవలు ప్రజలు మర్చిపోలేరు అన్నారు. నిరంతరం 108 సేవకుడిగా ఉండి, 108 సేవలను మండలానికి అందించిన ఘనత సత్యనారాయణ రావుకి చెందుతుందన్నారు. రానున్న కాలంలో మండలానికి అధిక నిధులు తెచ్చి మాడ్రన్ మొగళ్ల ల్లిగా మార్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, నడిగోడి రాము, బో ల్లపల్లి రాములు, నరహరి భక్కి రెడ్డి, క్యా తరాజు రమేష్, మండ రవీందర్ గౌడ్, గజ్జి రాజకుమార్యాదవ్ మండలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదరికాన్ని నిర్మూలించే ఏకైక ఆయుధం చదువు






**పేదరికాన్ని నిర్మూలించే ఏకైక ఆయుధం చదువు**

**బతుకులు మారాలంటే అడుగులు బడివైపు పడాలి**

**రాష్ట్ర సాధన లో మానుకోట చరిత్ర ప్రత్యేకం**

**విద్యార్థుల సమస్యల పై ఎంటీవీఎస్ అలుపెరుగనిపోరాటం**

**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16,మేజర్ న్యూస్ (సూర్య ):పేదరికాన్ని నిర్మూలించే ఏకైక ఆయుధం చదువేనని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్ ఎంటీవీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామన్న నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంటీవీఎస్ ( నవ తెలంగాణ విద్యార్థి సంఘం ) దశాబ్ది ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని జాటోతు హుస్సేన్ నాయక్ ప్రశాంగించారు. స్వరాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమంలో ఎంటీవీఎస్ పాత్ర ఎంతో గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. 2001 సంవత్సరం నుంచి 2015 వరకు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల పక్షాన నిలబడి న్యాయం కోసం పోరాడిందని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మానుకోటదే ప్రత్యేకమైన స్థానం అన్నారు.విశిష్టమైన చరిత్ర కలిగిన ఈ మానుకోట గడ్డ నుంచి తెలంగాణ ఉద్యమ సమయంలో గిరిజన సామాజిక వర్గానికి చెందినటువంటి విద్యార్థులు కూడా భాగస్వాములు కావడం నిజంగా గర్వించదగ్గ విషయమని అయన అన్నారు.

మహబూబాబాద్ అంటేనే అత్యధికంగా గిరిజన జనాభా కలిగినటువంటి జిల్లా అని, ఈ ప్రాంతం నుంచి ఐఏఎస్ ఐపీస్ మరియు ఇతర ఉన్నంతమైన రంగాలలో విద్యార్థులు రాణించాలని అయన అన్నారు. బతుకులు మారాలంటే అడుగులు బడివైపు వేయాలని పేదరికం నిర్మూలించే ఏకైక శక్తి విద్యకు మాత్రమే ఉందని ఆయన అన్నారు

## 010ఎకౌంటుతో జీతాలు చెల్లించాలి

**ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**ప్రిన్సిపాల్ జి ఉపేందర్ రావ్**

**భోజనవిరామసమయంలో ప్లకార్డులతోనిరసన**

నెల్లికుదురుడిసెంబర్ 16 మేజర్ న్యూస్(సూర్య) 010 అకౌంట్ తో వచ్చే జీతాలను వెంటనే చెల్లించాలనిఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ జి ఉపేందర్ రావ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోభోజనం సమయంలో ఉపాధ్యాయులునల్లబ్యాడ్జీలుధరించిఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలనిపాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావ్ తోకలిసి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.అనంతరంప్రిన్సిపాల్ మాట్లాడుతూ రెండవ దశలో నియామకమైనఉపాధ్యాయ వేతన




వ్యత్యాసాన్ని సరిచేయాలని,కారుణ్య నియామకాలు చేపట్టాలని అన్నారు.

**అందని ద్రాక్షను అందించిన**

**ఘనత ఎమ్మెల్యే గండ్ర దే....!**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు**

**ఎర్రబెల్లి పున్నం చంద్రరావు**



మొగుళ్లపల్లి డిసెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య ) దశాబ్దాల కాలంగా మండలంలోని మారుమూల పల్లెలకు అందని ద్రాక్షలా మారిన అంబులెన్స్ సర్వీస్ను మంజూరు చేసి అందించిన ఘనత భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు దక్కుతుందని ఎర్రబెల్లి పున్నంచందర్రావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ఏదైనా ప్రమాదం సంభవించినట్లయితే చిట్యాల లేదా రేగొండ ప్రాంతాల అంబులెన్స్లను ఆశ్రయించేవారు అని, ఈ క్రమంలో అంబులెన్స్ ఆలస్యమైనట్లయితే ప్రథమ చికిత్స కానరాక మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయిన దాఖలాలు ఉన్నాయి అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల్లో మొగుళ్ల పెల్లికి అంబులెన్స్ సర్వీస్ అందిస్తానని హామీ ఇచ్చి , నెరవేర్చడం సంతోషకరమన్నారు. ఆయన వెంట పోలంపల్లి శంకర్, వనం రమేష్, దేవనూరు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌకొండలో దళారులకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



పరకాల రూరల్, డిసెంబర్ 16 మేజర్ న్యూస్:ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కొరకై నడి కూడ మండలం కౌకొండ గ్రామం లో ప్రజా పాలన లో భాగంగా స్థానిక శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు రెండవ రోజు ఇందిరమ్మ ఇళ్ళు.ఇంటి ఇంటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ అధికారి పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకల కుమారస్వామి, దర్మల్ల సదానందం, చుక్క కుమార్, గ్రామ పెద్దలు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే స్పష్టంగా, వేగంగా పూర్తి చేయాలి





### కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి.

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

కురవి డిసెంబర్ 16,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే స్పష్టంగా, వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు.కురవి మండల కేంద్రం లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో అయన పరిశీలించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్క ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్లైన్ విధానం ద్వారా సమర్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం ఖచ్చితమైన సమాచారం క్షేత్రస్థాయిలో సేకరించాలని, సిబ్బందిని ఆదేశించారు,సర్వే వివరాలను నిత్యం ఉదయం, సాయంత్రం పర్యవేక్షిస్తూ తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని ఆయన అన్నారు,కురవి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సంబంధిత నిర్వాహకులను ఆదేశించారు, ధాన్యానికి సంబంధించి రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఇంకా ఎంత ధాన్యం రావాల్సి ఉంది అనే వివరాలను అయన అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు కురవి ఎంపిడిఓ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల క్రింద చేపట్టిన పనులను పరిశీలించిన పిడి మేన శ్రీనివాస్



ధర్మసాగర్ డిసెంబర్ 16 (మేజర్ న్యూస్)బీ ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద చేపట్టిన పనులను జిల్లా డిఆర్డిఓ పిడి మేన శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. మండల కేంద్రంలో చెందిన పొన్నాల లెనిన్ తన పశువులకు ఎన్ఆర్ఐజీఎస్ నిధుల కింద మంజూరు అయిన (కాటిల్ షెడ్) పశువుల పాక నిర్మాణాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పశువులకు దానా అందించడంలో ప్రత్యేక పద్ధతుల ద్వారా పశువులు కావలసిన పోషకాలు అందించేందుకు అజోలా పెంపకం కోసం నిర్మిస్తున్న గుంతలను ఆయన పరిశీలించారు. దాదాపు లక్ష 22వేలతో ఈ నిర్మాణాలు చేపడుతున్నారని ఏపీఓ సంపత్ ,జేఈ చిలక శ్రీనివాసులు పిడికి వివరించారు. రైతు తనకున్న స్థలంలో 34 ఫీట్ల పొడవు 16 సీట్లు వెడల్పు నిర్మిస్తున్న పశువులపాక నిర్మాణం త్వరగా పూర్తి చేయాల్సిందిగా పిడి కోరారు. ఈ షడ్ పక్కనే నిర్మిస్తున్న అజోల గుంతలను ఆయన పరిశీలించి అజోల పెంపకం వల్ల పశువులకు ఎంతో మేలు జరుగుతుందని రైతు కు వివరించారు. అజోల అనే మొక్క నీటిపై తేలాడుతుందని ఈ మొక్కలు మాంసకృతులు అధికంగా ఉండటంతో పాటు విటమిన్ ఏ ,విటమిన్ బి12 క్యాల్షియం ,భాస్వరం పొటాషియం , రాగి,ఇనుము, మెగ్నీషియం లాంటి ఎన్నో పోషక పదార్థాలు ఉండటంతో పశువులు బలంగా ఉంటాయని అన్నారు. పశువుల పాల ఉత్పత్తి సామర్థ్యాన్ని అజోల పెంచుతుందని దీని ద్వారా పాలు చిక్కగా వస్తాయని వివరించారు. దీంతోపాటు ధర్మసాగర్ మండల కేంద్రంలోని నర్సరీని సైతం పిడి పరిశీలించారు ప్రస్తుతం రాబోయే వర్షాకాలం కోసం 10,000 మొక్కలు పెంచనున్నారని తెలిపారు. పండ్ల మొక్కలు, పూల మొక్కలు, నీడనిచ్చే చెట్ల తో పాటు మొత్తంగా రాబోయే వర్షాకాలం వరకు మొక్కలు నాటాలని పిడి సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీఓ సంపత్, జెఈ చిలుక శ్రీనివాస్, టి ఏ లు కరుణాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వెండి తెరపై నబీల్ గొప్పగా వెలుగొందాలి-మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్





హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య:స్టార్ మా టీవీ నిర్వహించిన బిగ్ బాస్ షో 8వ సిజన్లో టాప్ 3లో నిలిచిన ఓరుగల్లు, వడ్డేపల్లి బిడ్డ నబీల్ ను మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అభినందించారు. బిస్‌బాస్ షో ముగించుకొని హనుమకొండకు చేరిన నబీల్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నబీల్ యూట్యూబ్ నుంచి టీవీ ఇండస్ట్రీకి రానున్న రోజుల్లో వెండి తెరపై సైతం రాణించగలడని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సంకు నర్సింగ్, ఇమ్మడి లోహిత రాజు, బీఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్, కుసుమ లక్ష్మీ నారాయణ, జేకే, రఘు తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతి పై అడిషనల్ ఎస్పీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ గా పనిచేస్తున్న జోగుల చెన్నయ్య నాన్ క్యాడర్ ఎస్పీ గా పాదోన్నతి పొందారు. హైదరాబాద్ కమండ్ కంట్రోల్ (ఐసీసీసీ )ఎస్పీ గా ఆయన బదిలీ అయ్యారు.